
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 22, ఆగష్టు 2024 16 పేజీలు



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



గుర్రంపోడు మండలం కోప్పోలులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో పశు వైద్య ఉపకేంద్రం లైవ్ స్టాక్ అసిస్టెంట్ మట్టయ్య విధులకు సరిగా రావడం లేదని అంతేకాక పశువులకు చికిత్స సైతం సరిగా అందించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఆకస్మిక

16లో...



ముందుకు పడ్డ కీలక అడుగులు

టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న అధికార యంత్రాంగం

రిజర్వేషన్‌లపై స్పష్టత ఇవ్వని అధికారులు


8లో...

# ఎన్నికల సంఘానికి చేరిన ఓటర్ల జాబితా

## ఊపందుకున్న స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు


**భువనగిరి, ప్రభాతవార్త :**

ఎట్టకేలకు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారికి ఓటర్ల జాబితా చేరింది. చేరిన ఓటర్ల జాబితాలో మేరకు వార్డుల వారీగా ఓటర్లను విభజన కార్యక్రమం చేపట్టాలంటూ క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా ఇటీవల జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులకు, మండల పంచాయతీ అధికారులకు, డాటా ఎంట్రీ ఆపరేటర్‌లకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఉదాహరణ ఒక గ్రామంలో 820 ఓటర్లు ఉండగా .. సదరు గ్రామపంచాయతీలో 8 వార్డులు ఉంటే వార్డుకు 100 ఓటర్ల చొప్పున విభజన చేసి చివరిగా మిగిలిన 20 ఓటర్లను లాస్ట్ వార్డు విభజనలో చేర్చాలంటూ పంచాయతీ అధికారులకు జిల్లా అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా ... మంగళవారం నాడు మరో మారు ఓటర్ల సవరణ జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు



2లో..

ఎస్సారెస్పీ కింద వానాకాలం వరి సాగుపై నెలకొన్న సందిగ్ధత



వివరాలు 2లో..

# నీటి విడుదలపై కొరవడిన స్పష్టత

- వరి నార్లు సిద్ధం చేసుకున్న రైతులు
- నీటి విడుదలకు ఎదురుచూపులు
- రెండు లక్షల ఎకరాల పైచిలుకు ఆయకట్టు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

సాగర్ ఎడమ కాలువ కింద, వ్యవసాయ బావులు, బోర్ల కింద వానాకాలం వరి నాట్లు వేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో వారం రోజుల్లో వానకాలం వరి నాట్లు పూర్తికావించేందుకు రైతులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం సాగర్ ప్రాజెక్టు అదునులో నిండంతో ఎడమ కాలువకు నీరు విడుదల చేశారు. దీంతో వరి నాట్లు ముమ్మరం చేసి పూర్తిచేసే దిశగా రైతాంగము వ్యవసాయ పనుల్లో నిమగ్నమైంది. ముందు ముందు మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఈ సంవత్సరము రెండు పంటలు పండించుకునే అవకాశము రైతులకు కలుగుతుంది. గత సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాక రైతులు నష్టపోయారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు, ఈదురు గాలులకు యాసంగి పంట దెబ్బతింది. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. పెట్టిన పెట్టుబడి పూడక ఇబ్బందులకు గురయ్యారు. సూర్యాపేట జిల్లాలో ఎస్సారెస్పీ నీటి విడుదలపై నేటికీ స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సా రెస్పీ కింద వానాకాలం పంటల సాగు జరిగిన అనేది ప్రశ్నార్థకంగా మిగులుతుంది. గోదావరి జలాలపై రైతులు



3గేట్లు ఎత్తి నీటి విడుదల

# నిండు కుండలా మూసీ ప్రాజెక్టు

**కేతేపల్లి, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండవ పెద్దదైన మూసీ ప్రాజెక్టు జలకళ సంత రించుకుని నిండుకుండలా మారింది. పై నుంచి వస్తున్న భారీ వరదతో ప్రాజెక్టు గేట్లను అధికారులు ఎత్తి ఏటలోని నీటిని వదిలారు. ప్రాజెక్టు యొక్క 2,7,8 నెంబర్లు గల మూడు క్రస్ట్ గేట్లను 1ఫీటు మేర ఎత్తి 1936.29 క్యూసెక్కుల నీటిని ఏటలోకి వదిలారు. ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా 168.89 ఎడమ కాలువ ద్వారా 216.86 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.



# కలెక్టర్ గారు... మా గోడు వినరూ..



- వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్న విద్యావ్యవస్థ
- కొట్టొచ్చినట్టు కనబడుతున్న అధికారుల పర్యవేక్షణ లోపం
- గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం
- ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- చేతులెత్తేస్తున్న అధికారులు

2లో..

**చింతపల్లి, 21 ఆగష్టు, ప్రభాతవార్త:**

నిత్య వివాదాల సుడిగుండంగా చింతపల్లి మండలం విద్యాశాఖ వ్యవస్థ కొనసాగుతున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే ..చనిపోయిన ఉపాధ్యాయునికే బదిలీలో పదోన్నతి కల్పిస్తూ అడ్డంగా బుక్కైపోయిన సంఘటన జిల్లా విద్యాశాఖను కుదిపేసిన సంఘటన మరువకముందే మరిన్ని ఆసక్తి కరమైన విషయాలు మండల విద్యాశాఖలో చెటు చేసుకుంటున్నాయి. తక్కెలపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం స్థానికులు ముందుకు వచ్చి సహకరిస్తున్నా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా



# కలెక్టర్ గారు మా గోడు వినరూ..

మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యాయులు ఇలా విధుల్లోకి వస్తూ అలా వెళుతండటంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఏకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినా ఏ విద్యాశాఖ అధికారుల్లో ఏమాత్రం చలనం కనిపించడం లేదు.తక్కెలపల్లి పాఠశాల పరిస్థితి మరికొన్ని పాఠశాలల్లో స్పష్టంగా కనిపిస్తోంది.ప్రభుత్వం ఒకవైపు కార్పోరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో మన ఊరు-మన బడి , అమ్మ ఆదర్శ పాఠశాలల స్కీం కింద నిధులు కేటా యిస్తూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రభుత్వ ఆశయం గాడి తప్పుతున్నట్లువుతుంది.ఇప్పటికే పాఠశాల బలో పేతం చేసేందుకు దాతలు ముందుకు వస్తున్నా,ప్రభుత్వం నిధులు కేటా యిస్తున్నా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుతుందని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే ఉపాధ్యాయుల పట్ల ఏమేరకు కొరడాఝులిపిస్తారో వేచి చూడాల్సిందే...

**కలెక్టర్ మారు బడి గోడు పట్టించుకోండి**

**...పోతగోని రామస్వామి గౌడ్**

చింతపల్లి మండలం తక్కెళ్లపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలను గ్రామస్తుల సహకారంతో బాగు చేసు కుంటు న్నాం. మౌలిక వసతుల కోసం అప్పటి ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం మొదలు పెట్టినా అందులో మా బడి ఎంపిక కాలేదు.అయినా మా పాఠశాల అభివృద్ధికి మేమే సహ కరించాలనే ఉద్దేశంతో తాజా మాజి సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్, గ్రామ నివాసి గొబ్బూరు వెంకట రంగారావు కూతురు గొబ్బూరు శ్రీదేవి కెసిటిసిపి సంస్థ అమెరికావారి సహకారంతో 3లక్షల రూపాయలతో నీటి వసతి,పాఠశాల మర మ్మతులు చేయించడం జరిగింది.పాఠశాల మౌలిక సదుపాయాలకోసం సర్పంచ్‌గా ఉన్నప్పుడు 14 నెలల గౌరవ వేతనాన్ని పాఠశాల కోసం కేటాయించడం జరిగింది. ఇప్పుడు మన తెలంగాణ ప్రభుత్వం పాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కింద 6లోల 20 వేల రూపాయలతో మరమ్మత్తులు చేయించడం జరిగింది.పాఠశాలకు ప్రభుత్వం గ్రామస్తులు ముందుకు వచ్చి అన్ని విధాల సహకరిస్తుంటే ఇప్పుడు ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు చదువు దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్‌గారు స్పందించి మా ఊరు బడి పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా చూడాలని కోరుతున్నాం.



# నిండు కుండలా మూసీ ప్రాజెక్టు

మొదటి పేజీ తరువాయి



ప్రాజెక్టుకు కురుస్తున్న వర్షాల కారణంగా 3757.52 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు రిజర్వాయర్‌కు వచ్చి చేరుతుందని నది పరివాహక ప్రాంతంలో రెండు వైపులా గల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని నదిలోకి ఎవ్వరూ వెళ్ళరాదని ప్రాజెక్టు డిఈఈ చంద్రశేఖర్ తెలిపారు. ప్రాజెక్టు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని డ్యామ్ ఏఈలు స్వప్న, లతీఫ్ తెలిపారు.

# ములుగులో యాంటీ లార్వా మందు స్ప్రే

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**ములుగు పంచాయతీ కార్యదర్శి పి. రఘు**

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశం మేరకు ములుగు పట్టణంలో ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందించే దోమల నివారణకై యాంటి లార్వా మందు పవర్ స్ప్రేయర్ ద్వారా ప్రతి ఇంటి ఆవరణలో పిచికారి చేయడం మంగళవారం పంచాయతీ కార్యదర్శి రఘు, సిబ్బంది కలిసి ప్రారంభించారు. ములుగు పట్టణంలోని ప్రతీ వీధిలో ఇట్టి మందును పిచికారి చేసి, ప్రజలకు వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రఘు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజులో కనీసం 10 నిమిషాలు వ్యక్తిగతంగా మరియు పరిసరాలను, దోమలు పెరిగే ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని గ్రామ ప్రజలకు ఆయన సూచించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులైన డెంగ్యు, మలేరియా, ఫైలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు దోమలు కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డు కిచెన్ విధానం పేరుతోనే హరేరామ, హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పాఠశాల వంట కార్మికుల సమస్యలపై బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము చేపట్టిన ధర్నాలు రాస్తారోకోలకు మద్దతు తెలిపి, న్యాయబద్ధమైన సమస్యలు అన్న సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చినాక వెంటనే వంట కార్మికులకు నెలకు రూ. 10 వేలు వేతనం అందిస్తామని అన్నారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక దానిక భిన్నంగా గ్రామాలలో రాజకీయ కారణాలతో కార్మికులను తొలగించే పనిలో పడ్డారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న ఇంత వరకు ఇంచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు.

# నీటి విడుదలపై కొరవడిన స్పష్టత

మొదటి పేజీ తరువాయి

రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఎగువ గోదావరిలోని ఎస్సారెస్పీ నుంచి లోయర్ మానేరు వరకు నీళ్ల తక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. దీంతో వానాకాలం సీజన్ గాను జిల్లాలోని ఆయకట్టుకు నీరు విడుదల కష్టతరం కానుంది. మరో వారం రోజుల్లో నాట్లు వేయడం పూర్తి చేస్తేనే ఆశించిన పంట దిగుబడి పొందవచ్చు. లేనిపక్షంలో క్రాప్ హాలిడే ప్రకటించుకోవాల్సి వస్తుంది. సూర్యాపేట జిల్లాలోని ఎస్సారెస్పీ నీటి విడదలపై నేటికీ స్పష్టత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 2018లో జిల్లాలోని చెరువులను నింపేందుకు గత ప్రభుత్వము ఎస్సారెస్పీ ద్వారా గోదావరి జలాలను విడుదల చేసింది. అప్పటినుంచి ఎస్ఆర్ఎస్‌పి రెండో దశల కింద ప్రతి సంవత్సరం రెండు పంటలు సాగు చేస్తున్నారు. కాళేశ్వరం పథకంలో భాగంగా ఎత్తిపోతల ద్వారా, నీటిని ఎల్లంపల్లి, మిడ్ మానేరు, మీదుగా జిల్లాలోని ఆయకట్టుకు నీరు అందిస్తూ వచ్చారు. గత ఐదారు సంవత్సరాలుగా రెండు పంటలకు నీరు అందడంతో రైతులు అదునులో వరి నాట్లు వేసి రెండు పంటలు పుష్కలంగా పండించారు. ఈ వానాకాలము ఎస్సారెస్పీ కాల్వ నీరు విడుదల ప్రశ్నార్థకంగానే మిగిలింది. దీంతో రైతులు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అన్ని సమకూర్చుకొని నాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో నీటి విడుదలపై స్పష్టత రాకపోవడంతో అయోమయంలో పడ్డారు. శ్రీ వరి సాగుతో పాటు డ్రం సీడర్, వెదజల్లుడు పద్ధతి ద్వారా వరి సాగు చేసేందుకు సిద్ధమైన తరుణంలో నీటి విడుదల ప్రశ్నార్థకంగా మారడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 25వేల ఎకరాల ఆయకట్టు ఎస్సారెస్పీ రెండో దశ కింద ఉన్నట్లు అధికారులు తెలిపారు. నీరు విడుదల చేయకపోతే పరిస్థితి ఏంటి అని ఆలోచనలో పడ్డారు. నారుమల్లు సిద్ధంగా ఉంచగా నీరు విడుదల చేయకపోవడంతో నారు ముదురుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్ట పంటలు కూడా సాగు చేయలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండలేదు. 50 శాతం మాత్రమే నీరు ఉండడంతో నేరుగా వానాకాలం పంటలకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. వర్షాలు కురిస్తే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండితే నీరు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు అంటున్నారు. ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి మిడ్ మానేరు ఆ తర్వాత లోయర్ మానేరు మీదుగా సూర్యాపేట జిల్లాకు నీటిని సరఫరా చేయాల్సి ఉంది. ప్రస్తుతము ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తక్కువగా ఉండటంతో ఎత్తిపోసే పరిస్థితి కనిపించడం లేదు. వారం 10 రోజులపాటు నీరు ఎత్తిపోసినప్పటికీ ఆ తర్వాత ప్రాజెక్టులో నీటిమట్టం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో నీరు ఎత్తిపోయడము నిలిచింది. ప్రతి సంవత్సరము ఆగస్టు 15 లోపు వ్యవసాయానికి నీరు విడుదల చేయగా ప్రస్తుతము వానాకాలం సీజన్‌కు నీరు విడుదలలో జాప్యం జరుగుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరులేని ఫలితంగా ప్రభుత్వం కూడా ఎస్సారెస్పీ కాల్వకు నీరు విడుదల చేసే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో రైతులు భూములను సాగు చేయకుండా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలలోని రెండు లక్షల పైచిలుకు ఎకరాలకు ఎస్సారెస్పీ కాలువ నీరు అందాల్సి ఉంది. ఐదు ఆరేళ సంవత్సరాల తర్వాత సాగునీటి సమస్య ఏర్పడడంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. మరో వారం రోజులు వేచి చూసి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. సిద్ధం చేసుకున్న నారు కూడా దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతుండడంతో రైతులు ఆలోచనలో పడ్డారు. ఎస్సార్ ఎస్పీకి నీటి విడుదల విషయంలో ప్రభుత్వము స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జక్షన్స్ క్లోజ్ చేయని ట్రాన్స్‌కో ఏ.ఈ

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

తాడ్వాయి మండలం విద్యుత్ ఏఈ వేణు కుమార్ మేడారం జాతరకు సంబంధించిన ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జక్షన్స్ క్లోజ్ చేయనట్లు తెలిసింది. 2018 మేడారం జాతర నుండి జూలై 2024 వరకు జరిగిన నాలుగు జాతరలకు చెందిన ఆర్థిక లావాదేవీలను క్లోజ్ చేయకపోవడంతో మేడారం జాతర పనులకు చెందిన నిధుల్లో పెద్ద ఎత్తునే అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది. మేడారం జాతర జరిగే తాడ్వాయి మండల ట్రాన్స్‌కో ఏఈ జాతర పనులకు చెందిన ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జెక్షన్స్ క్లోజ్ చేయకపోవడంతో పలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు గా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరలో కోట్లాది రూపాయల విలువ చేసే పనులను కాంట్రాక్టర్ ద్వారా చేపడుతారు. పనులు చేపట్టే సమయంలో పనులకు సంబంధించిన మెటీరియల్‌ను స్టోర్ రూం నుండి డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే సదరు ఏఈ నాలుగు జాతరకు చెందిన వర్క్ ఆర్డర్‌లను క్లోజ్ చేయకపోవడమే గాక ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జక్షన్స్ క్లోజ్ చేయక నిర్లక్ష్యంగా ఉంటున్నారు. కోట్లాది రూపాయలకు చెందిన పనులకు సంబంధించిన క్యాష్ ట్రాన్‌జెక్షన్స్ క్లోజ్ చేయలేదంటే అందులో ఎంత అవినీతి జరిగిందోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా పనుల వర్క్ ఆర్డర్‌కు చెందినవి క్లోజ్ చేయకపోవడం, క్యాష్ ట్రాన్‌జెక్షన్స్ క్లోజ్ చేయకపోతే నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్‌కు పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకూడదు. కానీ మేడారం జాతరలో తాడ్వాయి ట్రాన్స్‌కో ఏఈ నిబంధనలు అతిక్రమించి తన ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవడంలో ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు వెనుకడుగు వేయడంలో మతలబు ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి ట్రాన్స్ కో ఏఈపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంప్యానల్‌లను నమోదు చేసిన తర్వాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలి

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఎక్కువ శాతం ఎస్సీ,ఎస్టీ, బీసీలు జనాభా కలిగి నిరుద్యగ శాతం ఎక్కువ ఉన్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. విధానం ద్వారా భర్తీ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# అందుబాటులో ఎల్లప్పుడు వైద్య సేవలు

**గోవిందరావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలో ప్రజల ఆరోగ్యాలను ఎల్లప్పుడు పరిరక్షిస్తూనే ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉన్నాము అని, గోవిందరావుపేట మండలం వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో డెంగ్యూ, మలేరియా ఎలాంటి కేసులు నమోదు కాలేదని, టైఫాయిడ్ కేసులు రోజు 5 నుండి 6 వరకు మరియు వైరల్ ఫివర్ కేసులు రోజు 10 నుండి 15 మధ్యలో పేషెంట్లు వస్తున్నారని, వీరికి రక్త పరీక్షలు చేసి కావాల్సిన మందులు అందిస్తున్నామని ఆయన అన్నారు. 24 గంటలు మండలంలోని ప్రజలకు మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందుబాటులో ఉంటుందని ప్రజలు ఎల్లవేళలా వైద్యాన్ని ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు తండ్రి...నేడు తనయుడు





**– తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ (టిఎస్‌డిడిసిఎఫ్) చైర్మన్‌గా అమిత్‌రెడ్డి నియామకం**

**– రెండేళ్ళపాటు పదవిలో కొనసాగనున్న గుత్తా అమిత్‌రెడ్డి**



**చిట్యాల రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డిని ప్రభుత్వం తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థకు చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో అమిత్‌రెడ్డి రెండేళ్ళపాటు కొనసాగనున్నారు. దీంతో ఆయన స్వగ్రామమైన ఉరుమడ్లతో పాటు మండల వ్యాప్తంగా ఆయన అభిమానులు, నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### తండ్రి మార్గంలోనే తనయుడు....



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా ఇదే పదవిని 1995-98 మధ్యకాలంలో నిర్వ ఫి ా ం చా ం ౦ ు . అ ం త క ు వ ు ం ద ు నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘు: (మదర్ డెయిరీ) చైర్మన్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేశారు. తర్వాత సుఖేందర్‌రెడ్డి తమ్ముడు జితేందర్‌రెడ్డి కూడా తన సోదరుడి బాటలోనే మదర్ డెయిరీ చైర్మన్‌గా చాలాకాలం పనిచేశారు. నాడు తన తండ్రి చేపట్టిన పదవినే ప్రస్తుతం అమిత్‌రెడ్డికి వరించడం విశేషం. నాడు సుఖేందర్‌రెడ్డి ఆపదవిని నిర్వహించిన వయసులోనే ప్రస్తుతం తన కుమారుడు అమిత్‌రెడ్డికి కూడా ఆవయస్సులోనే దక్కడం గమనార్హం. అమెరికాలో సాఫ్ట్‌వేర్ సంస్థను ఏర్పాటు చేసి కొంత కాలం నిర్వహించి హైదరాబాద్‌కు వచ్చిన అమిత్‌రెడ్డి ప్రస్తుతం ఇక్కడ వ్యాపార రంగంలో కొనసాగుతున్నారు. సుఖేందర్‌రెడ్డి వారసుడిగా గత కొంతకాలంగా క్రియాశీల రాజకీయాల్లో పాల్గొంటున్నారు. కాగా ఇప్పుడు మళ్లీ తండ్రి బాటలోనే డెయిరీ ఫెడరేషన్ చైర్మన్ పదవితో అమిత్ రాజకీయ అరగ్రేటం చేయడం విశేషం

### తాత పేరిట ట్రస్టు... నాలుగేళ్ళుగా సేవా కార్యక్రమాలు

అమిత్‌రెడ్డి తాత దివంగత వెంకట్‌రెడ్డి పేరిట గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు స్థాపించి దాని ద్వారా నాలుగేళ్ళుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల పోలీస్ రిక్రూట్మెంట్ సందర్భంగా ఫిజికల్ టెస్టులకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మెటీరియల్స్‌తో పాటు తన సొంత ఖర్చులతో కోచింగ్ కూడా ఇప్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం, పేదింటి ఆడబిడ్డ వివాహాలకు కానుకగా నగదు సాయాన్ని అందజేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన అమిత్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల్లో, ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ అదిష్టానం ఆయనకు అవకాశం ఇవ్వలేదు. అదే ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున దేవరకొండ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీగా వ్యవహరించారు.

ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి ఎంపి టికెట్ ఆశించినా ఫలితం లేకపోయింది. దీంతో కొంతకాలం పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత తన బాబాయి గుత్తా జితేందర్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తదుపరి అమిత్‌కు పార్టీ ఆదిష్టానం తప్పకుండా కార్పొరేషన్ పదవి కట్టబెడుతుందని అందరూ అనుకున్నట్లుగానే అమిత్‌రెడ్డికి ఇప్పుడు డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ పదవీ దక్కింది. ఈ నేపథ్యంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్దుడు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోని స్వామి, నాయకులు కోనేటి యాదగిరి, జనపాల శ్రీను, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, పాకాల దినేష్ ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

### డెయిరీని లాబాలబాటలో నడిపించేందుకు కృషి

### – గుత్తా అమిత్‌రెడ్డి, టిఎస్ డిడిసిఎఫ్ చైర్మన్

తండ్రి, కుటుంబ సభ్యులకు పాడి రంగంపై ఉన్న అవగాహన, ఆలోచనలతో తాను డెయిరీని లాబాలబాటలో నడిపించేందుకు నిరంతరం కృషిచేస్తానన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



## నాగేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటిసి

*కట్టంగూర్, ఆగస్టు 21,ప్రభాతవార్త*

మండలకేంద్రానికి చెందిన వంగాల పిచ్చమ్మ మృతిచెందడంతో కట్టంగూర్ మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుమారుడు వంగాల నగేష్‌గౌడ్‌ను పరామర్శించారు. ఈసందర్భంగా నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మారె ్కట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, నాయకులు చౌగోని జనార్ధన్‌గౌడ్, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులు, ఐతగోని సైదులు,అంతటి నగేష్, పోగుల అంజయ్య, అంతటి గణేష్, పోగుల సాయికుమార్,కల్లెం నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

*పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు21,ప్రభాతవార్త:*



వ్యవసాయపొలంలో బత్తాయి చెట్లను కత్తిరిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ తీగకు కత్తెరకు తగిలి విద్యుత్‌షాక్‌తో వ్యక్తి అక్కడికక్కడే మృత్తి చెందిన సంఘటన మండలంలోని రాంపురం గ్రామంలోని ముత్యాల మల్లయ్య అనే రైతు పొలంలో బుదవారం నాడు చోటుచేసుకుంది.గుడిపల్లి పోలీసులు, బందువులు తెలిపిన వివరాలు ప్రకారం పెద్దవూర మండలం లోని ఉట్లపల్లి గ్రామాన్నికి చెందిన ఊరడి మల్లయ్య 32సం, రోజువారి మాదిరిగానే ఈ రోజు కూడ తోటికూలీలతో కలిసి రాంపురం గ్రామంలోని రైతు ముత్యాల మల్లయ్య బత్తాయి చెట్లు కత్తిరిస్తుండగా మద్యాహ్నం సమయంలో చెట్లలో ఉన్న విద్యుత్ తీగకు కత్తెర తగలడంతో షాక్ పాస్ అవడంతో కింద పడిపోయినాడు,గమనించిన తోటికూలీలు అంబులెన్స్ కు పోలీసులకు సమాచారం తెలపడం జరిగింది,వెంటనే పోలీసులు సంఘటన స్థలాని ్కి చేరుకొని 108లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమద్యలోనే చనిపోవడం జరిగింది.గుడిపల్లి పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.మృతుని ్కి ఇద్దరు కూతుళ్లు,గర్భిణిగా ఉన్న భార్య కలదు,భార్య ఊరడి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు తెలిపారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

*మర్రిగూడ,21ఆగష్టు,ప్రభాతవార్త:*



మండలంలోని ఖుదాబక్షిపల్లి గ్రామానికి చెందిన శిరోగోని శ్రీనివాస్ అనే రైతుకు చెందిన పాడి గేదె పిడుగుపాటుకు మృతి చెందింది. మంగళవారం రాత్రి కురిసిన వర్షంలో పిడుగుపడి గేదె మృతి చెందిందని రైతు వాపోయాడు. కనీసం లక్ష రూపాయల విలువగల పాలిచ్చే గేదె మృతి చెందిందని రైతు విలపించాడు.ఈ విషయాన్ని సంబందిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు జడ్జీల తీర్పు బాదాకరం

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 21:*



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ విషయంలో రాష్ట్రాలకు అదికారాన్ని ఇస్తూ సుప్రీంకోర్టు జడ్జీలు ఇచ్చిన తీర్పు బాధాకరమని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ మాలమహానాడు నాయకులు అన్నారు. బుధవారం హాలియాలో భారత్ బంద్‌ను సంపూర్ణంగా ముగిసింది. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రదాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగంలోని అర్టికల్ 341 తీసుకోకుండా కేవలం అర్టికల్ 16 తీసుకొని తీర్పు ఇవ్వడం దళిత, గిరిజనులను విడదీయడమేనన్నారు. అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి తగిన నిధులు కేటాయించాలి తప్ప వర్గీకరణతో ఎలాంటి అభివృద్ధి సాద్యం కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు లకుమల మదుబాబు, నామ లింగయ్య, మోటమర్రి వెంకటేశ్వర్లు, లకుమాల లింగయ్య, మోటమర్రి నరేందర్, పాండు, జంగాల లక్ష్మమ్మ, గండమల్ల జానయ్య, రువ్వ వెంకటయ్య, పాన్‌షాప్ వెంకటయ్య, బూరుగు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, డేవిడ్, ముత్యాలు, చలకుర్తి ముత్యాలు, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:*

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలి, జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ కోరారు. బుధవారం నడిగూడెం కేఎల్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధ్యాపకుల హాజరు బోధనా దీపిక వార్షిక ప్రణాళికలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, సమయపాలన పాటించాలని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. అధ్యాపకుల టీచింగ్ డైరీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలల బలోపేతం కోసం అధ్యాపకులందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. ఈ నెలాఖరు వరకు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం బోర్డు అవకాశం కల్పించినందుకు నూతన విద్యార్థుల చేరిక కోసం అధ్యాపకులు కృషి చేయాలన్నారు. నూతనంగా జిల్లా



విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి నడిగూడెం కళాశాలకు వచ్చిన సందర్భంగా ప్రిన్సిపల్ విజయ నాయక్ ఆధ్వర్యంలో అధ్యాపకులు డీఐఈఓను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జానీ పాషా, శ్రీధర్ కృష్ణ, మహేష్, ఈశ్వర్, వెంకటేశ్వరరావు, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ రద్దు చేసేంతవరకు పోరాటం

*నడిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:*




ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదని పలువురు మాల మహానాడు నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరకంగా జాతీయ మాల మహానాడు కమిటీ పిలుపు మేరకు బుధవారం నడిగూడెంలో మాల మహానాడు మండల నాయకులు ఆధ్వర్యంలో భారతన బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీల వర్గీకరణ రద్దు చేసి, ఎస్టీ ఎస్టీల జనాభా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలన్నారు. దళితుల మధ్య చీలిక తెచ్చేందుకు ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు. బంద్ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, తదితర వ్యాపార సంస్థలను మూసివేసి భారత్ బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుండోజు వెంకటేశ్వర్లు, బూరుగడ్డ థామస్, కొమ్ము రమేష్, కామళ్ళ ప్రభాకర్, ఎలక హుసేన్, గుజ్జ ఆంజనేయులు, కల్లతిరిపి గురుస్వామి, చింతమల్ల సైదులు, థార వెంకటేశ్వర్లు, ఏర్రమల్ల వినోద్, రెడ్డిమల్ల రాంబాబు, మాలమహానాడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

*కోదాడ ప్రభాతవార్త:*

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై, అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బస్టాండ్ ఆవరణలోని గాంధీ విగ్రహం నుండి కూరగాయల మార్కెట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోల్కత్తాలో మహిళా డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. మహిళా డాక్టర్ చిత్రపటానికి నివాళులర్పించారు. డాక్టర్లు దేవుళ్ళతో సమానమని, అన్న పదాన్ని మరచిపోయి ఒక వైద్యురాలుపై సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసి అతి క్రూరంగా అత్యాచారం చేయడం చాలా



విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరికిషన్ రావు, శ్రీనివాసరావు, రాంబాబు, ఎం.లక్ష్మణ్, పూర్ణచందర్‌రావు, శ్రీకాంత్, నజీర్, టి.నాగరాజు, వెంకట్ నారాయణ, సురేష్, టీ.లక్ష్మణ్, సైదులు, రామారావు, గోపాల్, లింగయ్య, నరేష్, గోపి, నాగరాజు, శ్రీహరి, రామకృష్ణ, సత్యనారాయణ, సునీలు, కిట్టు, మజ్జుకర్ మజహార్, భారీ సంఖ్యలో నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

*నడిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:*

మండలంలోని కర్విరాల మోడల్ కాలేజీ అండ్ హై స్కూల్‌లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్, మత్తుమందులపై విద్యార్థులకు బుధవారం అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలి పారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గంజాయి మత్తు మందులను సంబంధించిన సమాచరం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ కాలేజ్ అండ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్యంపై అవగాహన

*మునగాల ప్రభాతవార్త:*

ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ వి.ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై పూర్తి అవగాహన కలిగి ఉండి ఏవైనా అసౌకర్యాలు ఉన్నట్లయితే స్థానిక వైద్యశాలలో డాక్టర్ సంప్రదించి వైద్యం చేయించుకోవాలని స్కూల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులకు వెంటనే తెలియజేయవలసిందిగా విద్యార్థులను కోరారు. పరిసర ప్రాంతాలు సుచి శుభ్రత సీజనల్ వ్యాధులపై వర్షాల వల్ల కలుగుతున్న నష్టాలను దోమల వల్ల జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, పూర్తి అవగాహన కలిగి వ్యక్తిగత శ్రద్ధ ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్ రవీందర్, కార్యదర్శి చంద్రశేఖర్, ప్రత్యేక అధికారి బి.సునీత, ఉపాధ్యాయులు జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.






## గంజాయి డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల విద్యార్థినీలకు అవగాహన


–ఎస్ఐ ప్రవీణ్ కుమార్



**మునగాల ప్రభాతవార్త:** నిషేద మత్తుపదార్థాలైన గంజాయి, డ్రగ్స్, కొకైన్, గుట్కాలు వంటి మాందక ద్రవ్యాలపై, సైబర్ నేరాల పట్ల విద్యార్థినీలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ ఫోన్‌తో ప్రతినిత్యం వెలుగు చూస్తున్న సైబర్ నేరాల పట్ల సైతం విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండా లన్నారు. పాఠశాల కళాశాల విద్యార్థిల వెంట ఆకతాయిలు వేధించిన, ర్యాగింగ్ చేసిన స్థానిక పోలీస్‌కు లేదా 100 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని, సత్వరమే స్థానిక పోలీస్ స్పందించి విద్యార్థినీలకు సహాయ పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ రెడ్డి, ప్రత్యేక అధికారిని బి.సునీత, ఉపాధ్యాయురాలు జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## శిథిలవస్థకు చేరిన బిల్డింగును తొలగింపు చేయాలి

*మునగాల ప్రభాతవార్త:*



మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో శిథిలావస్థలో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను వెంటనే కూల్చి వేయాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 60, 70 ఏళ్ల క్రితం జమిందార్ రాజా నాయన వెంకటరంగారావు బహుదూర్ తన విశ్రాంతి భవనాన్ని ఇక్కడ నిర్మించుకున్నారు అన్నారు. నిర్మించుకోగా కొంతకాలం తర్వాత ప్రభుత్వం మునగాలకు ప్రభ్తువ ఆసుపత్రిలు మంజూరు చేసి అ బిల్డింగులో వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చింది. రాను రాను అట్టి బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాని పక్కనే మరో బిల్డింగ్‌ను నిర్మిచంగా సిబ్బంది అందులో సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం మునగాలకు రూ.కోటి56లక్షలతో కొత్త బిల్డింగ్ నిర్మాణం చేసినందున ముందు ఉన్న బిల్డింగ్ కూల గోడితే కొత్త బిల్డింగ్ ఓపెనింగ్ ఏర్పాట్లు జరుగతాయి. తక్షణమే జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బిల్డింగ్‌ను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎంపిక చేసిన పాఠశాలలో గుణాత్మక విద్య అందించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన పాఠశాలలో గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. నియోజకవర్గాల వారిగా ఎంపిక చేసిన ప్రత్యేక పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించడం ద్వారా ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో కనీసం 50 శాతం మంది విద్యార్థులు 10 కి 10 జీపిఏ సాధించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన పాఠశాలల్లో గుణాత్మక విద్యపై జిల్లా అధికారులు, సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, టీచర్లతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించాలని ముఖ్యంగా ఫలితాల ఆధారంగా విద్యను అందించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా ఐఐటిపై దృష్టిని సారించాలని ప్రజల భాగస్వామ్యంతో వీటి ద్వారా మెరుగైన ఫలితాలు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ట్రెండ్ ఆధారం చేసుకొని పిల్లలని తీర్చిదిద్దాలని ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఇందుకు గాను పాఠశాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలను టీచర్లను ఇస్తామని చెప్పారు. వారంలోగా ప్రతి పాఠశాలలో ఒక సబ్జెక్టు టీచర్‌తో 8, 9, 10 తరగతుల్లో డిజిటల్ ప్రోగ్రాం రూపొందించాలని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే పదవ తరగతి ఫలితాల్లో ఎంపిక చేసిన ప్రత్యేక పాఠశాలల్లో కనీసం 50 శాతం పిల్లలైనా 10 కి 10 జీపిఏ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని



అన్నారు. ఎంపిక చేసిన ప్రత్యేక పాఠశాలల ద్వారా వచ్చే సంవత్సరం ఎంట్రన్స్ ద్వారా అడ్మిషన్లు ఇచ్చే విధంగా తయారు చేయాలని అన్నారు. పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని టాయిలెట్లను సైతం ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైన పాఠశాలలకు ఇంగ్లీష్ టీచర్లతో పాటు వీలైతే కేరళ టీచర్లను సైతం ఇస్తామని తెలిపారు. మంచి విద్యను అందించడం ద్వారా రానున్న 30 సంవత్సరాలు సమాజాన్ని విద్యా వ్యవస్థనే తీర్చిదిద్దుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జెడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి రమేష్, డిఈఓ భిక్షపతి, ఇతర అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




# సిఎంఆర్‌ను తక్షణమే పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)ను తక్షణమే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో రైస్ మిల్లర్లతో వానకాలం, గత యాసంగి సిఎంఆర్‌పై సమీక్ష నిర్వహించారు. గత వానకాలానికి సంబంధించి 71శాతం సిఎంఆర్ పూర్తి చేయడం జరిగిందని తక్కిన 29 శాతాన్ని రైస్ మిల్లర్లు రోజువారి నిర్దేశించిన ప్రకారం సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు గాను ప్రతిరోజు సిఎంఆర్ డెలివరీ చేయాలని అన్నారు. యాసంగికి సంబంధించిన 54 శాతం సిఎంఆర్ పూర్తి కాగా తక్కినవి డెలివరీ చేయడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెండు సీజన్లకు సంబంధించిన సిఎంఆర్‌ను సెప్టెంబర్ లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, రైస్ మిల్లర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వంగాల పిచ్చమ్మ మృతికి పలువురి ఘన నివాళులు



కట్టంగూర్,ఆగస్టు 21,ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన వంగాల నరేష్‌గౌడ్ మాతృమూర్తి వంగాల పిచ్చమ్మ మృతిచెందడంతో వివిధ పార్టీల రాజకీయనాయకులు, పలువురు ప్రముఖులు, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా మాజీ జడ్పీటిసి మాద యాదగిరి వంగాల పిచ్చమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకమ్మసాగర్,మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్,గట్టిగొర్ల సత్తయ్య, కొంపెల్లి యాదయ్యగౌడ్,మర్రి రాజరత్నం,పోగుల చంద్రయ్య, సోమగాని రామకృష్ణగౌడ్, గోశిక అంజన్‌కుమార్, చెరుకు సైదులు, గుండు పరమేష్‌గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి,కాపుగంటి గోపి, ఐతగోని సైదులుగౌడ్, కోమటి దశరథ, గూనల లింగయ్య, చెరుకు శ్రీను, ఊట్కూరి శ్రీను, మేడి వెంకన్న తదితరులు ఉన్నారు.

**మాజీ జడ్పీటిసి నర్సింహా ఆధ్వర్యంలో నివాళి...** మండలకేంద్రానికి చెందిన వంగాల పిచ్చమ్మ మృతిచెందడంతో టిపిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో జిల్లా యువజన కా ంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, కొంపెల్లి యాదయ్యగౌడ్,మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య, యర్కల సత్తయ్య, మేడి విజయ్‌కుమార్, యర్కల విజయ్, ఐతగోని సత్తయ్య,ఊట్కూరి రాజశేఖర్, మేడి మనోజ్ తదితరులు ఉన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణం

కట్టంగూర్, ఆగస్టు 21,ప్రభాతవార్త



ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఇచ్చిన పిలుపుమేరకు మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని విద్యాసంస్థలను, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, మండల తహశీల్దార్, హైస్కూల్,ప్రాథమిక పాఠశాలలను మూసివేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు సంఘం మండల అధ్యక్షులు జి.అంతయ్య, జిల్లా మీడియా ఇన్‌చార్జి గోగు బాలసైదులు, యూత్‌నాయకులు బొల్లెద్దు నర్సింహ, బిఎస్‌పి జిల్లా నాయకులు కత్తుల కాన్షీరామ్, లక్ష్మీనారాయణ, గోగు మహేష్, ఎన్నమల్ల వినోద్, గండమల్ల కిషన్, బొల్లెద్దు రమేష్, ఎన్నమల్ల ఎల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మత్స్యకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**దేవరకొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మహిళా మత్స్య పారిశ్రామిక సహకార



సంఘం సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద తమ నివాసంలో ముఖ్య అతిథిగా పాల్గొని గుర్తింపు కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం మహిళా మత్స్యకారులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మత్స్య పారిశ్రామిక సంఘం తరపున ఎమ్మెల్యేను శాలువాతో ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా మత్స్యకారులు లక్ష్మమ్మ, పద్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడి బాధితులకు రమేష్ నాయక్ పరామర్శ

దేవరకొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:



నేరేడుగొమ్ము మండలం పలుగు తండాలో జరిగిన కుక్కల దాడి ఘటనలో దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్‌నాయక్ బుధవారం ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించారు. బాధితుల ఆరోగ్య రీత్యా డాక్టర్ మంగ్యానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించినట్లు రమేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కుక్కల దాడిలో ఎంతోమంది చిన్నారులు, పెద్దలు గాయాలకు గురవడంతోపాటు మరణిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరైన వైద్య సదుపాయాలను కల్పించి, కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కౌన్సిలర్ మర్రి పోచయ్యకు నివాళులర్పించిన మున్సిపల్

**మెటుపల్లి అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని పాలకవర్గం మరియు ఉద్యోగస్తులు 14వ వార్డు కౌన్సిలర్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మరణించినందున రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించినారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన చేపల మార్కెట్ కట్టించడానికి ఎంతో కృషి చేసినారు. ఆయన మా నుండి దూరం అవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చంద్రశేఖరరావు మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ డిఈ నాగేశ్వరరావు కౌన్సిలర్స్ ఆప్షన్ మెంబర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ హామీలు ఇచ్చి ఎక్కువ పనులు చేయడం కాంగ్రెస్ ధ్యేయం

..కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్ది విఠల్‌రెడ్డి



మర్రిగూడ,21ఆగష్టు,ప్రభాతవార్త: ప్రజలకు తక్కువ హామీలు ఇచ్చి ఎక్కువ పనులు చేయడం,మాట ఇచ్చిమడమ తిప్పక పోవడం కాంగ్రెస్ ధ్యేయం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,చింతపల్లి సమితి మాజి ప్రెసిడెంట్ మద్ది విఠల్‌రెడ్డి అన్నారు.మండలంలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలో ఆయన సొంత గృహంలో మర్రిగూడ మండల విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి ఆర్థికంగా గడ్డుకాలంలో ఉందని అన్నారు.గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని రైతు రుణమాఫీపై రాష్ట్ర ముఖ్యమంత్రి యోచించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.ప్రతిపక్షాల చిల్లర మాటలకు తొందరపడి రుణముక్తిలో భాగంగా లక్ష రూపాయలు మాత్రమే మాఫీ జరుగుతుందని హామీ ఇచ్చి వీలైనంత ఎక్కువ మేరకు మాఫీ చేస్తే రైతులు మనోవాంఛ కుదుట పడేదని విఠల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.2లక్షలు పూర్తి స్థాయిలో మాఫీ జరుగక పోగా బ్యాంకుల వద్ద రైతులు బారులు తీరి నానా ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిదంగా తహసీల్దార్ కార్యా లయాల్లో అధికారులు ఒక్కో సర్టిపికెట్‌కు కొంత రేటును లంచాల రూపేణా వసూలు చేయడం అవినీతికి అద్దం పడుతుందని అంతం చేసే పట్ట తీసుకువచ్చేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు.ఐఏఎస్ అధికారులు సైతం కాసులకు కక్కుర్తి పడి సిబిఐ వలలో చిక్కడం సిగ్గుచేటన్నారు. 130 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు.రాజీవ్ గాంధీ విగ్రహంపై ఆ పార్టీకి అక్కసు ఎందుకని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# త్యాగాలు పోరాటాలే ధ్యేయంగా ఏఐఎస్ఎఫ్

..వల్లమల్ల ఆంజనేయులు



**చింతపల్లి,21ఆగష్టు,ప్రభాతవార్త:** త్యాగాలు పోరాటాలే ధ్యేయంగా అఖిల భారత విద్యార్థి సంఘం పని చేస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ వార్శికోత్స వాల సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ చింతపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్శికోత్స వ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు.త్యాగాలు పోరాటాలే ధ్యేయంగా ఏఐఎస్ఎఫ్ పని చేస్తుందని శాస్త్రీయ విద్యావిధానం, విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందని , మరోపోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ పోరాటం చారిత్రాత్మకమైనదని,కార్పోరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేస్తూ జాతీయ నూతన విద్యావిధానం పేరుతో విద్యా విధాన్నా ధ్వంసం చేసే కుట్రలను తిప్పి కొడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి షేక్ శంషొద్దిన్,చింతపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు వలవోజు శివ, కాటేపాక మహేష్, నాయకులు ఎండి జావీద్,ప్రవీణ్,నావజ్,అనస్, ఆఫన్, విజయ్, శివశంకర్, వరప్రసాద్, శివ ,సిద్ధు,రవి,జయ,మానస,అక్షయ,శిరీష, ఉమా మహేష్,తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయండి

...హెచ్ఎం పద్మాచారి



**చింతపల్లి,21ఆగష్టు,ప్రభాతవార్త:** ఎస్‌జిఎఫ్ చింతపల్లి మండల స్థాయి క్రీడా పోటీలను జెడ్పీహెచ్ఎస్ కుర్మపల్లిలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 23,24 తేదీల్లో అండర్ 14 , అండర్ 17 విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రారంభించన్నుట్లు తెలిపారు.క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు భోజనం,నీటి వసతితోపాటు అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులంతా కూడా పాల్గొని తమ ప్రతిభను కనబరిచి మండల స్థాయి టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డివిజన్ స్థాయి టోర్నమెంట్స్ కు సెలక్ట అవుతారని ఈ సందర్భంగా వెల్లడించారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

డిండి, ఆగష్టు 21,ప్రభావార్త



చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన సంఘటన డిండి మండలంలోని ప్రతాప్‌నగర్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తెలకపల్లి హరికృష్ణ(26) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తు న్నాడు. మద్యానికి బానిస అయిన హరికృష్ణ తన తల్లిని డబ్బుల కోసం వేధించసాగాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో క్షణికావేశంలో బాత్‌రూంలోవున్న యాసిడ్‌ను తాగాడు. వెంటనే అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈమేరకు మృతుని తాత పులి తిరుపతయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో మల్యాల బంద్

**మల్యాల, ప్రభాత వార్త:** ఎస్‌సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా భారత్ బంద్ కు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలో బంద్ నిర్వ హించారు. ఈ సందర్భంగా మండలమాల మహానాడు అధ్యక్షులు జవాజి శంకర్ ఆధ్వర్యంలో వివిధ వ్యాపార సంస్థలను బంద్ పాటించ వలసిందిగా కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నక్క సత్యం, సతీష్, రాజలింగం, స్వామి పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు సన్మానం

హాలియా, ప్రభాతవార్త. అగష్టు 21:



స్వాతంత్ర్యం దినోత్స వం సందర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపికైన అనుముల మండల తహసీల్దార్ జయశ్రీని మాజీ ఎంపీటీసీ గడ్డం జయమ్మ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తహసీల్దార్ జయశ్రీకి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గడ్డం రమణయ్య, రాపోలు వాసు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా పొనుగోటి శేఖర్ నియామకం

మర్రిగూడ,21ఆగష్టు,ప్రభాతవార్త: మర్రిగూడ గ్రామశాఖ అధ్యక్షుడిగా పొనుగోటి శేఖర్‌ను మండల పార్టీ అధ్యక్షుడు రామదాస్ శ్రీనివాస్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్రిగూడ నాయకుల మధ్య ఈ నియామక పత్రాన్ని అందజేసినట్లు మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య తెలిపారు.

## రిలే నిరాహార దీక్షలు

...సిపిఐ(ఎం)




**మర్రిగూడ,21ఆగష్టు,ప్రభాతవార్త:** డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించి పనులు పూర్తి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిట సభ్యులు మైల సత్తయ్య, పిట్టల రమేష్, నీలకంఠం యాదయ్య, ఊరిపక్క కృష్ణ,పాల్గొన్నారు.

## బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మధు నియామకం

చింతపల్లి,21ఆగష్టు,ప్రభాతవార్త:



బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామానికి చెందిన గొడ్డటి మధు యాదవ్ నియమితు లయ్యారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పార్టీ తన సేవలను గుర్తించి బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించడం ఆనందంగా ఉందని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్, బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు చెనమోని రాములుకు,సహకరించిన ప్రతి నాయకునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ,పిఎం మోడి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తానమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు,విద్యార్థుల పక్షాన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తి వంచనలేకుంగా పని చేస్తానని అన్నారు.

## బహిరంగ తినుబండారాల్లో శుభ్రత పాటించాలి

**మెటుపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పట్టణంలో బహిరంగ తినుబండారాలు విక్రయించే వారు శుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో పట్టణంలో రోడ్డు ప్రక్కన ఉన్న పానీపూరి బండ్లపై బుధవారం మున్సిపల్ సిబ్బంది దాడులు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించని వారికి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, నాయక్, అశోక్‌లు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై ధర్నా చేసే అర్హత బిఆర్ఎస్‌కు లేదు: అలుగుబెల్లి

**కేతేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

రైతులకు ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ కాలేదని బిఆర్ఎస్ పార్టీ ధర్నా చేయటం సిగ్గుచేటు అని పత్రికా సమావేశంలో పాల్గొన్న టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఏనాడు రైతుల గురించి ఆలోచన చేయని బిఆర్ఎస్ పార్టీ ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు సాగుకు ఉపయోగించే డ్రిప్ ఇరిగేషన్ లాంటి రైతుకు అవసరమైన సబ్సిడీలను ఎత్తివేసినారు. ఖమ్మంలో ధర్నా చేసిన రైతులకు బేడీలు దిశగా తీసుకెళ్ళింది. బిఆర్ఎస్ పార్టీ రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేకపోయిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్రంలో రైతులకు ప్రతి ఒక్కరికి రుణమాఫీ అయ్యే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనుచున్నది. ఆధార్ కార్డులు పాసు పుస్తకాలలో, బ్యాంకు బుక్కులలో పేర్లు తప్పు



ఉండటం వలన సాంకేతిక లోపంతో రైతులకు రుణమాఫీ ఆలస్యం అవుతున్నదే తప్ప ఏ రైతు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదు. రైతుల కోసం రైతు వేదికలో అధికారులను నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేడు బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు ఏ ఒక్క రైతు కూడా వెళ్ళరని తెలియజేశారు.

# విద్యార్థులు తస్మాత్ జాగ్రత్త.. చెడు వ్యసనాల బారిన పడకండి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

చదువుకునే వయసులో చదువు తప్ప మరో విషయంపై ధ్యాస పెట్టి తమ భవిష్యత్తును పాడు చేసుకోకుండా జాగ్రత్త పడాలి అని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "విషన్ పరివర్తన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పాఠశాలలో ఎవరు కూడా మాదకద్రవ్యాలకు బానిసలు కాకూడదని హెచ్చరించారు, అంతేకాకుండా ఎవరూనా ఎక్కడైనా గంజాయి వాడకం కానీ సరపజా కానీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు గానీ లేదా నేరుగా తమకే సమాచారం అందించి మిషన్ పరివర్తన్‌లో భాగం కావాలని పిలుపునిచ్చారు.కొందరు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడినట్లు తమకు సమాచారం అందిందని అది వెంటనే మానకపోతే వారిపై



కఠిన చర్యలు తప్పవు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే పర్యవసానాల గురించి సవివరంగా వివరించి వాటిన బారిన పడకూడదని అన్నారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎస్సై నర్సి రెడ్డి,ప్రధానోపాధ్యాయులు హిమజ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజానాయకుడు రేగట్టె మల్లన్న - బాలకృష్ణ

**నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**



గ్రామంలో, మండలంలో, జిల్లాలో ఎవరికి ఎక్కడ ఎటువంటి సమస్య వచ్చి తనను ఆశ్రయించినా పదవులు పార్టీలను లెక్క చేయకుండా నేనున్నానంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్న ప్రజానాయకుడు మాజి గ్రంధాయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అని చెర్వుగట్టు గ్రామ మాజి సర్పంచ్ మల్ల బాలకృష్ణ అన్నారు.బుధవారం బాలకృష్ణ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండల కేంద్రంలో రేగట్టె జన్మదిని వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.అభిమానులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో రేగట్టె కేక్ కట్ చేసి అందరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బాటకృష్ణ మాట్లాడుతూ మల్లికార్జున్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలను భగవండుతు ఆయనకు ప్రసాదించాలని కోరారు.కార్యక్రమంలో మాజి ప్రజాప్రతినిధులు ముత్తయ్య, ఉపేందర్, కొత్త నర్సింహ్మా, శేఖర్ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, కొల్లు రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీను, ఆర్‌కె.రవింద్ర, గబ్బర్ సింగ్, మొటె లక్ష్మణ్, సతీష్, నాగరాజు వడ్డేపల్లి, జాని, దేవేందర్, భాస్కర్ రెడ్డి, రామలింగం, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తీర్పును పున:పరిశీలించాలి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**



ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాల మహానాడు మరియు ఇతర పక్షాల పిలుపుమేరకుదేశవ్యాప్త బందులో భాగంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో పలు విద్యాసంస్థలు బంద్ చేసి స్థానిక బస్టాండ్ ఎదురుగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మాల వమానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలన చేయాలని కోరారు.వర్గీకరణ చేయవలసివస్తే జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసి రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.కాదని ప్రభుత్వం ముందస్తుగా రిజర్వేషన్ కల్పిస్తే ఇదే మాదిరిగా తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మాల మహానాడు ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో మాల మహానాడు నాయకులు మాదాసు నరేష్, గోసుల సుదర్శన్, బాజ హేమంత్, గోసుల రాఘవేంద్ర, బొల్లెద్దు రామలింగం, బాజ భాను, సిరిగమల రాజు, గోసుల స్వామి, మాదాసు యాదయ్య, కల్లేపల్లి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన కీసర యాదిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడానికి ముఖ్యమంత్రి సహాయనిధికి చేసుకున్న దరఖాస్తు మంజూరు అవడంతో గ్రామ మాజి సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ లబ్దిదారులకు సహాయనిధి చెక్కును అందజేసి పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు.కర్యాక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జీడిమెట్ల మల్లేష్ యాదవ్, మాజి అధ్యఓఉడు మామిడి సుధాకర్ రెడ్డి, దాసరి శివరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మాడుగుల యాదగిరి రావు, తిరుగుడు మహాలింగం, దాసరి గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యాపార వర్గాలకు సహకరించాలని వినతి

**చిట్యాల, ఆగస్టు 21, ప్రభాతవార్త:**



చిట్యాల పట్టణంలో చేపట్టనున్న రోడ్ అండర్ పాస్ నిర్మాణంలో సర్వీస్ రోడ్‌లో గల వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ చిట్యాల వ్యాపారులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మట్టికట్టతో రాకుండా పిల్లర్లతో నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తాతో పాటు ఇరువైపులా పబ్లిక్ అండర్‌పాసులు నిర్మించాలని వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో సాల్వేరు బాలరాజ్, కాచం వెంకటేశ్వర్లు, వాసా రామ్మోహన్, శివకోటి యాదగిరి, గంజి వెంకటేశం, నాంపల్లి శ్యాంప్రసాద్, వరకంతం భాస్కర్ రెడ్డి, జగిని వెంకటేశ్వర్లు, జెల్లా భాస్కర్, పందిరి రామ్, శ్యామ్, నీలా సత్యనారాయణ, వాసా రమేష్, షీలా సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# రెండున్నర టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

**చిట్యాల రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

ప్రభుత్వం పేదలకు అందించే (పిడిఎస్) రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. బుధవారం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామశివారులో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ ఎన్.ధర్మా, తన సిబ్బందితో కలిసి అనుమానస్పదంగా వెళ్తున్న అశోక్ లీలాండ్ వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ వాహనంలో రెండున్నర టన్నుల బియ్యం సుమారు 50 సంచుల్లో తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. బొమ్మలరామారం మండలంలోని కల్వకుంట్ల తండాకు చెందిన లావుడి సురేష్ ఎలాంటి అనుమతులు లేకుండా బియ్యాన్ని గ్రామాల్లోని రేషన్ లబ్దిదారుల వద్ద కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ మేరకు వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సురేష్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త** 1998-99 సంవత్సరంలో మండలంలోని నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన స్నేహితులలో ఒకరైన పబ్బు లింగస్వామి ఇటీవలి అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి అండగా నిలవ డానికి రూ.61000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మేమున్నామని ధీమా కల్పించారు.చిన్ననాటి స్నేహితులు ఈ విధంగా తమ మిత్రుని కుటుంబానికి అండగా నిలవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఇందుకు కృషి చేసిన రవిశంకర్ మరియు వారి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు కుటుంబ సభ్యులు.కార్యక్రమంలో చింత సుధాకర్, రామచంద్రం, చెన్నబోయిన నగేష్ యాదవ్, యం.లింగాచారి, జాల ప్రవీణ్, ఏ.రవి, బెజ్జంకి మధనాచారి, కోట పురుషోత్తం, యం.పద్మ, గోగు సోని, పి.కవిత తదితరులు పాల్గొన్నారు.



# కంఠమహేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్

*చందంపేట,21ఆగష్టు,ప్రభాతవార్త:*

కంఠమహేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో కంఠ మహేశ్వర స్వామి, సూరమాంబ, శివనంది, గణపతి, సుబ్ర మణ్యేశ్వర, ఆంజనేయస్వామి ధ్వజ మైసమ్మ, యల్లమ్మ,ధ్వజస్తంభ ఆవిష్కరణ,విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు.అనంతరం మాజి



ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజి వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,జర్పుల లోక్యా నాయక్, రమావత్ మోహన్ కృష్ణ,బోయపల్లి రాములు గౌడ్,మాజి సర్పంచులు పోలగోని సత్యనారాయణ గౌడ్, రంగయ్యగౌడ్,కాకునూరు పాపయ్య, వెంకటయ్య గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ,హరిలాల్,గుండె పవన్ ఉన్నారు.

# ఎన్నికల సంఘానికి చేరిన ఓటర్ల జాబితా

*మొదటి పేజి తరువాయి*

పాటు కొత్త ఓటర్ల నమోదుకు మరో మారు అవకాశం కల్పిస్తూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రస్తుతం లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించిన ఓటర్ల జాబితాలపై ఇటువంటి అభ్యంతరాలున్న నవంబర్ 28లో లిఖితపూర్వకంగా బీఎల్‌వోలకు తెలియజేయాలని ఆదేశాలు బూత్ లెవెల్ అధికారులకు అందాయి. కాగా తుది జాబితా జనవరి 06, 2025న ప్రకటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుతం 1740 గ్రామపంచాయతీలు ఉండగా .. నూతనంగా 42 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచా యతీలు ఉండగా .. నూతనంగా మరో 7 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో జిల్లాలో గ్రామ పంచాయతీల సంఖ్య 428కు చేరింది. కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచా యతీలు సైతం ప్రస్తుతం తాజా, మాజీ సర్పంచ్‌లను విధులు నిర్వ హించాల్సిన గ్రామపంచాయతీలతో పాటు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని 73 మండలాల పరిధిలో గల సుమారుగా 29.20లక్షల ఓటర్లు ఉండగా, 3583 పోలింగ్ కేంద్రాల సారథ్యంలో ఎన్నికలు నిర్వహించే ఏర్పాట్లలో అధికారులు సమా యత్తం అవుతున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి చేరిన ఓటర్ జాబితాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి




చేరిన ఓటర్ల వివరాలను టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేసే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలోని అధికారులు నిమగ్న మయ్యారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలలో రిజర్వేషన్‌లను పదేండ్లు గుర్తిస్తూ రిజర్వేషన్‌లను ఖరారు చేసింది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అదే రిజర్వేషన్ కొనసాగిస్తుందా ..? రొటేషన్ పద్ధతిలో ఎన్నికలకు వెళ్తుందా అనే సమస్యను ప్రభుత్వం పరిష్కరించే మార్గాన్ని తేటతెల్లం చేయక పోతుండడంతో గ్రామాల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహుల్లో గందరగోళం చోటుచేసుకుంది.

# ప్రభుత్వ విద్య బలోపేతం చేస్తా..

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త*

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. నేను-నా మిర్యాలగూడ కార్యక్రమంలోభాగంగా బుధవారం పట్టణం లోని బకల్వాడి పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల ప్రారంభించి చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన సమ యంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూఅన్ని ప్రభుత్వ పాఠ శాలల్లో మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యమని, విద్యార్థులు క్రమశిక్షణతోపర్యావరణ, పచ్చదనంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం స్వతంత్ర వేడుకలఫరేడ్‌లో ప్రతిభచాటిన



విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యా యులు కస్తూరి ప్రభాకర్,మాధవి, శ్రీనివాస్‌రావు, చిన్నయ్య, నల్లమేకల వెంకయ్య, ఉదయ, శ్రీను, రహీం రాజు, పిడిలు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన

# సాధికారత బృందం

*భువనగిరి ప్రభాతవార్త:*

జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో భువన గిరి ప్రాజెక్టు బోలేపల్లి సెక్టార్ పగిడిపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని, గిరిజనుల ఆశ్రమ గురుకుల పాఠశాల జిల్లా మహిళా సాధికరత బృందం సంద ర్శించారు. ఇందులో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం బృందం స్పెషలిస్ట్ ఫైనాన్షియల్ లిటరసీ మనీషా మహిళాలకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వ ఇచ్చే పథకాలు వినియోగించుకొని మహిళలు వృద్ధిలోకి రావాలని అన్నారు. ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్‌లు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 181, 1098 ఆపద సమయంలో ఈ నెంబర్లను సంప్రదించగలరని అన్నారు. అనంతరం గిరిజనుల పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్య కలాపాలలో గ్రంధాలయంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కుమారి, హర్ష, భార్గవి, నిఖిత, మనీషా, సూపర్‌వైజర్ లక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

# సాగర్‌లో బంద్ సంపూర్ణం

*నాగార్జునసాగర్ 21 ప్రభాతవార్త*



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ కుల, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం హిల్ కాలనీ, పైలాన్ కాలనీ, రైట్ బ్యాంక్ మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూసి వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కులాల, వర్గాల మధ్య చిచ్చు పెట్టెందుకు వర్గీకరణ చేశారని తదుపరి ఎన్నికలలో నరేంద్ర మోడీకి దళితులు తగిన గుణపాఠం చెబుతారని వర్గీకరణ తీర్పును అత్యున్నత న్యాయ స్థానం పున:సమీక్ష చేయాలని కోరారు. బుధవారం తలపెట్టిన భారత్ బంద్‌లో ఎస్సీ మాల ఉద్యోగ విద్యార్థి సంఘాలు పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాల మహానాడు ప్రెసిడెంట్ గుంటి కోటేశ్వరరావు, జగడం బాలాజీరావు, రవీంద్ర భూపతి, బత్తుల ప్రకాష్, వెంకటసుబ్బయ్య, ఆనంద్‌పాల్, బాలకుమార్, యాళ్ల విజయ్, నాగేందర్, కోరే ప్రేమ్, రాజ్‌కుమార్, రవి, నవకాంత్, రాంప్రసాద్, జూపల్లి శ్రీనివాస్, ఆంజనేయులు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త*



రైతు సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీరం దించడమే ధ్యేయంగా పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో నిదామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో ముదిమాణిక్యం, అడవి దేవుల పల్లి, వీర్లపాలెం, బాలెంపల్లి గ్రామాలకు సాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన వీర్లపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. ఈ సంరద్భంగా అయన మాట్లాడుతూనియోజకవర్గ వ్యాప్తంగా రూ.490 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యామ్‌ల ద్వారా నియోజకవర్గం సస్యశ్యామలంగామారుతుందన్నారు. రైతులు సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# యాదగిరీషుని సేవలో ప్రముఖులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్టపై స్వయంభుగా వెలసిన యాదగిరిశ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని బుధవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్, షాద్‌నగర్ శాసనసభ్యుడు కే.శంకరయ్య విరివిగా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం అర్చకస్వాములు ఆశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు.





# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 21:

పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 లక్షల వ్యయంతో నిర్మించే అదనపు తరగతి గదులను శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యా యులు విద్యార్థులను క్రమశిక్షణతో ఉన్నత స్థితికి చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఉపాద్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి పదోన్నతలు, బదిలీలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం పాఠశాలల మౌలిక వసతల కల్పనకు కృతనిశ్చయంతో ఉంద న్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యులు విశేషంగా కృషి చేయా లన్నారు. ప్రదానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి అధ్వర్యంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని శాలువాలతో ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో వంట గది షడ్ ఏర్పాటు చేయాలని, అట స్థలాన్ని శుభ్రం చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, 6వ వార్డు



కౌన్సిలర్ గౌని సుధారాణి, రాజారమేష్‌యాదవ్, కాకునూరి పెదనారాయణ, కుందూరు వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మట్టారెడ్డి, కాంట్రాక్టర్ మజార్, ఉపాద్యాయులు అన్నబత్తుల శైలజ, వెంకట్‌రాంరెడ్డి, నర్సింహారెడ్డి, చెన్ను వెంకట్‌రెడ్డి, నోవా, అరవింద్‌కుమార్, రవీందర్, నాగేశ్వర్‌రావు, రవి, షాబుద్దీన్, పార్వతి, శంకుతల, కల్పలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# భారీ పోలీసు బందోబస్తు మధ్య రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ

### హెచ్‌ఎండిఎ వెంచర్‌కు తూర్పు భాగంలో 30 మీటర్ల దూరం సవరించాలని డిమాండ్
### చిన్నపాటి సవరణ చేసి తమకు న్యాయం చేయాలని
### ప్లాట్లు కోల్పోతున్న బాదితుల విన్నపాలు

చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ రెవిన్యూ పరిధిలో బుధవారం రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ సర్వే నిర్వహించారు. భూ సేకరణపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించడంతో ఎలాంటి అటంకాలు లేకుండా భూ సేకరణ సర్వే చేసేందుకు



పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరింపజేసి భూ సేకరణ నిర్వహించారు. గత వారం రోజుల నుంచి భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ వలిగొండ రోడ్డులో గల హెచ్‌ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్ల యజమానులు ఆర్డిఓ, కలెక్టర్‌తో సహా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు వేర్వేరుగా విన్నవించుకున్నారు. ఈ తరుణంలో ప్లాట్ల యజమానులు, పలువురు రైతులు తమకు అడ్డు వస్తారన్న ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు బలగాల మధ్య సర్వే కొనసాగించాలని నిర్ణయానికి వచ్చిన అధికారులు బుధవారం ఉదయం తహశీల్దార్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో





సర్వేయర్లు భూ సేకరణ నిర్వహించి ట్రిపుల్ ఆర్‌కు హద్దులు ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి పెద్దఎత్తున పోలీసు బలగాలతో అక్కడ మోహరింపజేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. హెచ్‌ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్లు కోల్పోతున్న పలువురు యజమానులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్లాట్ల మీదుగా వెళ్తున్న ట్రిపుల్ ఆర్ మార్కింగ్‌ను జంక్షన్ వద్ద మాత్రమే తూర్పు వైపు ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు 30 మీటర్లు జరిపితే తమకు నష్టం ఉండదని, కొద్ది మార్పులు చేసి తమను ఆదుకోవాలని అధికారులకు వేడుకున్నారు. తాము మొదటి సారి ట్రిపుల్ ఆర్ గుర్తులను వెంచర్‌కు 150 మీటర్ల దూరంలో ఏర్పాటు చేశారని, ప్రస్తుతం వెంచర్‌లోకి వచ్చి తమ ప్లాట్లను కొల్లగొడుతున్నారని నిర్వాసితులు ఆరోపించారు. తాము అన్ని రకాలుగా రక్షణ ఉంటుందని హెచ్‌ఎండిఎ వెంచర్‌ను ఎంచుకుని ప్లాట్లను రూ.20 వేలకు గజం చొప్పున కొనుగోలు చేశామని, ప్రస్తుతం మార్కెట్ విలువ 2 వేలకు గజం ఉందని, తమకు వెంచర్‌లోకి ట్రిపుల్ ఆర్ జంక్షన్ రాకుండా తూరు ్ప భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు మల్ల్లించాలని వేడుకున్నారు. అలా కాని పక్షంలో ఆర్డిఓ కార్యాలయం ముందు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని బాదితులు తమ గోడును సర్వేకు వచ్చిన తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ సర్వేలో ఆర్ఐ కొప్పుల సుధాకర్‌రావు, సర్వేయర్లు, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో నీటి సంరక్షణ పనులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే తెలిపారు. జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ ఆఫీసర్, కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ సౌరబ్ సింగ్, జలశక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్, కేంద్ర భూగర్భ జల శాఖ సైంటిస్ట్ ఉపేంద్ర ధోండే బృందం ఈనెల 21 నుండి 23 తేదీ వరకు 3 రోజుల పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ సందర్శించింది. జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులు, పురోగతిని క్షేత్రస్థాయిలో బృందం పరిశీలిస్తుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పనులు, అటవీ, వ్యవసాయం, భూగర్భ జలాలు, ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన



అధికారి సుభాషిణి, జిల్లా భూగర్భజల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతికుమార్, మిషన్ భగీరధ ఈఈ కరుణాకర్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజులు రెడ్డి, జిల్లా నీటిపారుదల అధికారి నర్సింహ్మా, నీటిపారుదల శాఖ డిఈ ఖుర్షీద్, అడిషనల్ డిఆర్‌డిఓ సురేశ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనుంజయ్, వ్యవసాయ శాఖ ఎడి.నీలిమ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారు జారీ చేసిన కార్యాచరణ ప్రకారం జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును ఆర్‌డిఓ కార్యాలయములో నిర్వహించారు. ఈ సదస్సులో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్‌డిఓ పి.అమరేందర్, ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారిని ఎస్.శైలజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు హరినాథ్, అప్పలెట్ ట్రిబ్యునల్ సభ్యులు బాలేశ్వర్, దశరథ, ఆర్‌డిఓ స్థాయి ట్రిబ్యునల్ సభ్యులు జె.అంజయ్య, వెంకటేష్, బాలయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సభ్యులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి, సభ్యులు, సీనియర్ సీటిజన్స్ పాల్గొన్నారు.



# నూతన పట్టువస్త్రాలంకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 21:



హాలియా లోని లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి వ్యక్తిగత సహాయకులు మాలే ప్రవీణ్‌రెడ్డి అనురాధ ఏకైక కుమారుడు కనిష్క్ శ్రీరెడ్డి నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో సాగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి బుదవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులను అశీర్వదించారు. అయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, కుందూరు రాజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నకిరేకంటి సైదులుమాదిగ, కలసాని చంద్రశేఖర్, భానుచందర్‌రెడ్డి, రావుల రాంబాబు, వాసికర్ల వినయ్‌రెడ్డి, గౌస్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎంజెఎఫ్ ప్రథమ మహాసభకు బయలుదేరిన జర్నలిస్టులు

నాగారం 21 ప్రభాతవార్త



హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే టిఎంజెఎఫ్ ప్రథమ మహాసభకు నాగారం మండల జర్నలిస్టులు బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా టిఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు డి.వీరలక్ష్మణరాజు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంజెఎఫ్ మండల నాయకులు దేవరకొండ నవీన్, తడక మల్ల నాగమల్లు, సుంకరి లింగయ్య, గుండ్ల తిరుపతి పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు చేయూత

### - డైరీల పంపిణి

పెన్‌పహాడ్,21ఆగష్టు,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అబ్దుల్ కలాం డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డైరీలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట, పెన్‌పహాడ్ మండలాల ఉమ్మడి ఎంఈవో నకరికంటి రవి అధ్యక్షతవహించి మాట్లాడుతూ డైరీలు రాసే అలవాటు ద్వారా చక్కటి భావ వ్యక్తీకరణ సామర్థ్యం ,తద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహద పడుతుందన్నారు. ఎక్కువ మార్కుల సాధించిన వారికంటే వ్యక్తీకరణ నైపుణ్యం ఉన్నవారికే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ డైరీ రాసే అలవాటు ద్వారా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటారని తెలిపారు. ఈ డైరీలో 29 ప్రశ్నలు రూపొందించబడ్డాయని, ఇవి రోజువారి పనులకు సంబంధించి ఉంటాయని, విద్యార్థి 5 నుంచి 10 ప్రశ్నలకు తన జీవితంలో జరిగిన సంఘ టనలకు సంబంధించిన విషయాలు డైరీలో రాయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కొన్ని పాఠశాలలకే ఈ డైరీలను అంది ంచగా, తనతో పాటు ఎంఈవో రవి, పాఠశాల జీవశాస్త్ర ఉపాద్యా యురాలు మారం పవిత్ర కృషివల్ల ఈ పాఠశాలకు డైరీలు లభించాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాద్యా యులు కృష్ణప్రసాద్, రాములు, కృష్ణ, మనోహర్, వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, పద్మ, విజయ, రాజేశ్వరి, నాగమణి, శ్రీధర్, భిక్షం, మహబూబాబాద్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్గీకరణ మాదిగ దండోరా అమరులకు అంకితం

## రామాంజి సైదులుమాదిగ

మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త

షెడ్యూల్ కులాలలో అట్టడుగునా అణగారిన ఉప కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రతిపాదించిన వర్గీకరణపోరాటంలో అమరులైన మాదిగ దండోరా అమరులకు ఈ తీర్పు అంకితమని ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులుమాదిగఅన్నారు. సంఘం రాష్ట్ర కమిటి అధ్యక్షులు మేడి పాపన్నమాదిగ పిలుపు మేరకు స్థానికంగా బుధవారం డాక్టర్ బిఅర్అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రావ్ విగ్రహాలకుపాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత మూడు దశాబ్ధాలుగా వర్గీకరణ సాధనకొరకు అలుపెరగని అవిశ్రాంత పోరాటం చేస్తున్న మాదిగ సోదరులందరికి సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు వారి సామాజిక, అర్థిక, విద్య, ఉద్యోగఉన్నతికి తోడ్పడుతుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పక్షం అమలయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నాయకత్వం నుండి కాంగ్రెస్‌ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పరిగి రంజిత్, కొండేటి చంద్రయ్య, వస్కుల శేఖర్,కొండేటి మధు, శ్యామ్, పరమేష్, సైదులు, చిన్నబాబు, మల్లయ్య, ఎడ్ల చింటూ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి సవరణలు సద్వినియోగం చేసుకోవాలి

## -మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త



గృహజ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్పటికీ పథకం లబ్ధి దక్కని వారు సవరణలు చేసుకునే అవకాశం కల్పించిందని మి ర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. బుధవారం అయన స్థానికంగా మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం అన్‌లైన్‌లో ఎడిట్ చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందనిపట్టణ వాసులు తమ కరెంట్ బిల్లు, రేషన్‌కార్డు, అధార్‌కార్డు, సెల్‌ఫోన్‌నెంబర్‌తో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని చైర్మన్ కోరారు.

# మాలమహానాడు అధ్వర్యంలో..భారత్ బంద్ విజయవంతం

మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త



ఎస్సీ,ఎస్టీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ రిజర్వేషన్ బచావో సంఘర్షన సమితి అధ్వర్యంలో బుధవారం చేపట్టిన భారత్ బంద్‌మిర్యాలగూడ విజయవంతమైంది. బంద్‌కు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు స్వచ్ఛందంగా సహకారం అందించి స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో-కన్వీనర్ తాళ్లపల్లి రవి, మాల మహానాడు జాతీయమహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్, మాలమహానాడు తెలంగాణరాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్‌మౌర్య, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సురేష్, రాష్ట్ర నాయకులు కోడిరెక్కచిన్నప్ప, కోడిరెక్క మట్టయ్య, తాళ్లపల్లి నాగయ్య, మర్రి జోజి, డివిజన్ అధ్యక్షులు మేడిపల్లి సైదులు, చింతపల్లి శేఖర్, గిరి, వెంకన్న తదితరులు సాల్గొన్నారు.

# మునుకుంట్ల యాదయ్య గౌడ్ మృతి బాధాకరం

చింతపల్లి,21ఆగష్టు,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం పోలెపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునుగోడు శేఖర్ గౌడ్ తండ్రి మునుకుంట్ల యాదయ్య గౌడ్ మృతి బాధాకరం అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.బుధవారం అనారోగ్యంతో బాధపడుతూ యాదయ్య గౌడ్ మరణించిన విషయం తెలుసుకుని వారి స్వగ్రామంలో భౌతిక కాయానికి నివాళులర్పించి ,బాధిత కుటుంబాన్నిపరామర్శించిప్రగాఢ సానుభూతి తెలిపారు.నాగాభూషణం,మాజి భవాని పవన్‌కుమార్,అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్,యూత్ కాంగ్రెస్ నాయకులు కిన్నెర హరికృష్ణ,కొర్ర రాంసింగ్ నాయక్, మూనుకుంట్ల శేఖర్ ,శ్రీశైలం గౌడ్, కొండల్ కృష్ణ గౌడ్,రహీం,తదితరులు ఉన్నారు.

# వైకుంఠపురం పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ

నేరేడుచర్ల ఆగష్టు 21 ప్రభాతవార్త




నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వైకుంఠపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సేవాసంస్థ అందించిన అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను నేర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, నోటు పుస్తకాలలో గు ం డ్రంగా రాసుకొని సరళంగా పదాలు పలకడం,నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ ్స క్లబ్ ప్రధాన కార్యదర్శి గుం డ్రెడ్డి సైదిరెడ్డి, పాఠశాల ప్రధానోపాదా ్యయులు బొంత సైదిరెడ్డి, ఉపాధ్యాయిని అనిత, గ్రామస్తులు వనంపట్ల శోభ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు మండల వ్యవసాయాధికారిగా పద్మ



మేళ్లచెరువు ఆగష్టు 21 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల మండల వ్యవసాయ కార్యాలయంలో బుధవారం మిర్యాలగూడెం నుండి బదిలీపై వచ్చిన జాటోత్ పద్మ మండల వ్యవసాయఅధికారిగా బాధ్యతలను చేపట్టారు. మండలంలోని రామాపురం నుండి బదిలీపై వచ్చిన మొర్రిమేకల వీరనాగరాజు, బూరుగడ్డ నుంచి బదిలీపై వచ్చిన దొంతగాని నరేష్, లింగగిరి నుంచి బదిలీపై వచ్చిన తురక సతీష్‌కుమార్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులుగా బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్ రంగారెడ్డి జిల్లా ఆమనగల్‌కు, విస్తరణ అధికారులు దుర్గాభవాని దొండపాడుకు, అన్నపూర్ణ బూరుగడ్డకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన మండల వ్యవసాయాధికారి పద్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ అభివృద్ధికి. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు రాబట్టేందుకు రైతులందరికీ సలహాలు, సూచలను, సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి నిత్యం రైతులకు అందుబాటులో ఉంటామన్నారు.

## మిర్యాలగూడ వార్త

# విజేతలకు అబినందించిన ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త




జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన సుమన్ చోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులకు బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సర్టిఫికెట్స్ అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూఅత్మ రక్షణకు అత్మ విశ్వాసానికి కరాటే ఎంతో అవసరమని, అ దిశగాశిక్షణ ఇస్తున్న అకాడమీ జాతీయ అధ్యక్షులు సైదులు, మాస్టర్ రామకృష్ణనాయక్‌లను ఎమ్మెల్యే అభినందించారు.

# లారీ ఢీ: ఎఅర్ హెడ్‌కానిస్టేబుల్ మృతి

మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త



వేములపల్లి మండల పరిధిలోని భీమారం సూర్యాపేట రహదారిపై పచ్చారుగడ్డ వద్ద లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంత ోసూర్యాపేట జిల్లా కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన ఎఅర్ హెడ్ కానిస్టేబుల్ జలం రాములు (53) అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..హెడ్‌కానిస్టేబుల్ ద్విచక్రవాహనంపై మిర్యాలగూడ వైపు డ్యూటికి వెళ్తుడగా యూరియా లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఢీకొనడంతో అక్కడికక్కడే రాములు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# నిస్వార్ధం స్నేహం వెలకట్ట లేనిది..స్నేహితుల దాతృత్వం

మిర్యాలగూడ, అగస్టు 21 ప్రభాతవార్త



స్నేహం వెలకట్టలేదని, చెక్కుచెదరని బాల్యమిత్రుల స్నేహానికి గుర్తుగా తన బాల్య స్నేహితుడి కుమార్తె వివాహానికి తమ వంతు సాయంగా అర్థికసాయం అందజేసి తమ బుధారత్వాన్ని చాటుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. 1982-1985 బ్యాచ్‌కి చెందిన మిత్రలందరికి ఒక గ్రూపుగా ఏర్పడి అపదలో ఉన్న తమ బాల్య స్నేహితులకు అండగాఉండాలనే సంకల్పంతో తమ బాల్య మిత్రుడు శీలం సత్యనారాయణ-సుకన్య దంపతుల కనిష్ట పుత్రిక సాహితి వివాహ ఖర్చుల నిమిత్తంరూ.1,21,095 పెళ్లి కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, దోమకొండ సుధాకర్, చెరుకు ప్రకాష్, ఇమామ్ ఖాసీం, నరసరాజు, గంజి యాదగిరి, సురేందర్‌రెడ్డి, కర్నాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయండి

ప్రభాతవార్త, సూర్యాపేట:

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో దుబాయ్‌లోని అబుదాబిలో జరుగు గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ మీడియా చైర్మన్ కౌటిక్ విఠల్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న దుబాయ్ దేశంలోని అబుదాబిలో గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులందరినీ ఐక్యం చేయుటకు ఈ సమ్మిట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వామ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 3వేల మంది వామ్ సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. వామ్ ఈసీ సభ్యులు ఈగ దయాకర్ గుప్త



మాట్లాడుతూ.. ఆసక్తిగల వామ్ సభ్యులు గ్లోబల్ సమిట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మిర్యాల శివకుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం సురేష్, కోశాధికారి గుడిపాటి రమేష్, వామ్ నాయకులు శ్రీకాకోలపు చలపతి రావు గోపారపు రాజు, భోనగిరి విజయకుమార్, బికుమళ్ల ఉపేందర్, గుండా లక్ష్మయ్య, కారంశెట్టి సత్యనారాయణ, గుముడవెల్లి శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం, తప్పి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా సకాలంలో రుణమాఫీ చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

రైతులకు ఎలాంటి షరతులు లేకుండా సకాలంలో ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎస్బిఐ, ఏపీజీవీబీ, పిఏసిఎస్ బ్యాంకుల ఎదుట ధర్నాను నిర్వహించి మేనేజర్లకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు బ్యాంకు యజమాన్యాలు ఎలాంటి షరతులు లేకుండా సకాలంలో రుణమాఫీ చేయాలని, 2018 నుండి 24 వరకు రెన్యువల్ చేయని వారికి కూడా రుణమాఫీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేసినా గాని స్థానిక బ్యాంకు అధికారులు మాత్రం రెన్యువల్ చేసినవారికి మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను తీవ్ర ఇబ్బందులు



సృష్టించకుండా లేనిపోని కొర్రీలు పెట్టి రుణమాఫీ రాకుండా ఇబ్బంది పెట్టొద్దని ఒకవేళ అలా చేస్తే సీపీఐ ఆధ్వర్యంలో బ్యాంకులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటిపల్లి సత్తయ్య, వల్లపు భగవంతు, గుగులోతు పకీర, దాసరి బాలయ్య, బొట్టు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడే సమయంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వర్షాలు పడే సమయంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్

రాజాపేట ప్రభాతవార్త:

వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు, రైతులు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ కోరారు. బుధవారం ఆయన ఒక ప్రకటన సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి ప్రజలకు వివరాలు తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఆయన వివరాలు చెప్పారు. వర్షం పడే సమయంలో కూలీలు, రైతులు, ప్రయాణీకులు చెట్ల కిందకు వెళ్లొద్దని, పిడుగులు పడే పరిస్థితులు ఉన్న సమయంలో సెల్ ఫోన్‌లను స్విచ్ ఆఫ్ చేయాలని, లేకపోతే ఫ్లైట్ మోడ్‌లో ఉంచాలని సూచించారు. రోడ్లపైన గుంతలు, నాళాలు చూసుకొని ప్రయాణం చేయాలన్నారు. నిండిన చెరువులు, పారుతున్న కాల్వల వద్ద జాగ్రత్త వహించాలని, ప్రమాద భరితంగా కాల్వలు ఉంటే దాటకుండా ప్రయాణాన్ని విరమించుకోవాలని ఆయన సూచించారు. వాతావరణంలో మార్పులు, వర్షాల వల్ల ప్రజలు జ్వరన బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చైన్ స్నాచింగ్, ఇండ్లలో చోరీలు నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని అపరిచితులు, అనుమానితులు వివరాలు తెలపాలని కోరారు.



ఇంట్లో విలువైన వస్తువులు ఆభరణాలు నగదు దాచిపెట్టి ఇంటికి తాళం వేసి వెళ్లకూడదని, అత్యవసరమైతే వేరేచోట భద్రపరచాలని, లేకపోతే ఇరుగు పొరుగు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. చోరీల నివారణకు యువత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి రాత్రి వేళలో గస్తీలు నిర్వహించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన, బంద్

రాజాపేట ప్రభాతవార్త:

జాతీయ మాల మహానాడు ఎస్సీ విభజనకు వ్యతిరేకంగా భారత్ బంద్ పిలుపుమేరకు బుధవారం రాజాపేట గ్రామంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని అందజేసి బందు కార్యక్రమం చేపట్టారు. స్థానికంగా ఉన్నటువంటి



ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో బందుకు పిలుపు నిచ్చారు. స్థానికంగా ఉన్న దుకాణ సముదాయాలను బందు చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం పాదాల వద్ద వినతిపత్రాన్ని సమర్పిస్తూ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహులు, మండల అధ్యక్షులు మన్నే యాదగిరి, ఉపాధ్యక్షులు గొరై మల్లేశం, మండల నాయకులు గుర్రం పాండు, ఎర్ర గోకుల జస్వంత్, మన్నె రాములు, తుంగ బాలరాజు, వంపు బాబురావు, ఒంపు కనకరాజు, ఎర్ర గోకుల రంజిత్ పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో 27న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

### -శ్రీకృష్ణుడు గోపికల వేషాధారణలో చిన్నారులు హాజరుకావాలి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఏడాది కూడా ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 27వ తేదీ మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. సాయంత్రం 6 గంటల నుండి పంచామృత రసాభిషేకములు, అలంకరణ నవనీత, వమా నైవేద్య నివేదన, భజన, డోలోత్సవం, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మచే కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో సకాలంలో హాజరు కావాలని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొనాలని ప్రోత్సాహక బహుమతులు తీసుకోవాలని కోరారు.

## అసత్య ప్రచారాలు మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడిదల రాంబాబు

పెన్‌పహాడ్,21ఆగష్టు,ప్రభాతవార్త:



తనపై కొందరు కావాలని చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోఅలని మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు కోడిదల రాంబాబు అన్నారు.బుధవారం ఆయన విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ మాట్లాడారు. తాను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, మాజీ మంత్రి ,సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి తూముల భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదేశాల మేరకు పార్టీలో కష్టకాలంలో కూడా వెన్నంటి ఉండి పని చేశానని,అలాంటి తనపై బుధవారం ఓ పత్రికలో వచ్చిన వార్తల్లో నిజం లేదని , తనపై కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడని అసత్య ప్రచారాలు చేస్తూ కొన్ని పత్రికల్లో వట్సప్ గ్రూపుల్లో వచ్చిన ప్రకటనలు అవాస్తవాలను ఖండించారు. తాను ఇప్పటికీ ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని తనపై అసత్య ప్రచారాలు చేసినవారిపై పరువు నష్టం దావా వేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా,బిసి సెల్ అధ్యక్షుడిగా తాను కొనసాగుతుంటే చూసి ఓర్వలేని కొందరు చేసిన అసత్య ప్రచారాలు మానుకోకపోతే ఖబర్దార్ అని హెచ్చరించారు.

## భీమలింగం కత్వ, కాజ్‌వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని సంగం గ్రామ శివారు భువగిరి రోడ్డు కాజ్‌వేను, భీమలింగం కత్వను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురిసి వరద ఉధృతి అధికం అయి, వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పొంగి పొర్లెటొచ, మూసీ కాజ్‌వేపై రాకపోకలు నిలిపివేసి బారికేడ్స్ ఏర్పాటు చేసి దారి మళ్లించాలని, హెచ్చరిక బోర్డులు, భద్రత కల్పించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్.కరుణాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ విజయ్‌కాంత్, నీటిపారుదల శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి ఏవోగా నాగేశ్వరరావు

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండలం వ్యవసాయ అధికారిగా నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో దిండిలో పనిచేసి ట్రాన్స్‌ఫార్‌పై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఏవో డి.వెంకటేశ్వర్లు బదిలీపై చివేముల మండలానికి వెళ్లారు.

# తూ.. తూ.. మంత్రంగా దేవస్థాన ఉద్యోగ బదిలీలు

### -సస్పెండ్ అయిన ఈఈ రామారావుపైన చర్యలు శూన్యం
### -సూపరిండెంట్ కోసం ఈఓ లాబీయింగ్
### -బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

రాజు తలిస్తే దెబ్బలకు కొదవా అన్నట్లుగా దేవాదాయ శాఖలో ఉన్నతాధికారులు మన వాళ్ల అయితే రూల్స్ కూడా మనకు నచ్చినట్లు మార్చుకోవచ్చు అనే రకంగా కొందరు అధికారుల తీరు ఉందని బీజేపీ నాయకులు విమర్శించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ.. గత 15 రోజులు క్రితం ఆలయ ఉద్యోగుల బదిలీలలో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం నుండి సుమారు 26 మంది ఆలయ ఉద్యోగులు రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు బదిలీ కాగా, అక్కడి నుండి యాదగిరిగుట్ట దేవాలయానికి 26 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారని, అయితే ఈ బదిలీలు జరిగిన 15 రోజుల్లోనే ప్రత్యేక జీవో ద్వారా యాదగిరిగుట్ట నుండి వేములవాడ దేవాలయానికి బదిలీ అయిన రాజవ్ బాబును సిబ్బంది కొరత, పనిభారం, అత్యవసర పరిస్థితుల పేరుతో దేవస్థాన ఈఓ యాదగిరిగుట్టకు తీసుకురావడం వెనక అంతర్యం ఏమిటో అని ప్రశ్నించారు. అదేవిధంగా గతంలో సివిల్ ఉద్యోగస్తుల రెగ్యులరైజేషన్ విషయంలో ఏఈవో గట్టు శ్రవణ్ కుమార్, సూపరింటెండెంట్ రాజన్ బాబులపై హైకోర్టు చర్యలకు ఆదేశించినా కూడా దేవాదాయ కమీషనర్, ఆలయ ఈవోలు వారిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అన్నారు. అవినీతి అధికారి అయిన ఆలయ ఈఈ రామారావును బదిలీ నుండి తప్పించడానికే సస్పెండ్ నాటకం ఆడారని, ఆలయంలో అవినీతి చేసి కోట్లు సంపాదించాడని, ఆయనపై ఇంతవరకూ శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. అక్రమ ఆస్తుల పైన విచారణ చేయించాలని, దానితో పాటు యాదగిరిగుట్ట దేవాలయంలో అనేక మంది అన్యమతస్థులు పని చేస్తున్నారని, వారిపై విచారణ జరపించాలని, ఉదయం దేవస్థానంలో, సాయంత్రం కుటుంబంతో కలిసి చర్చిలకు వెళుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వెంటనే తగిన చర్యలు




తీసుకోవాలని, బాలాలయం స్థలంలో కళ్యాణ మంటపం కట్టాలి అంతేగాని షాప్‌లకు ఇస్తే ఊరుకునేది లేదు, లేదంటే నిరసనకు దిగుతామని దేవాదాయ కమీషనర్, ఆలయ ఈవోలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, పట్టణ ఓబీసీ మోర్చా నెమ్మోజు నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్, దొమ్మట నరేష్, కర్రే లక్ష్మయ్య, కర్రే శ్యా, సుధగని శివ, కుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో చెరువులు నిర్దిష్ట గడువు లోపల నింపాలి

### -రైతు సంఘాల ఐక్యవేదిక డిమాండ్

*గుండాల ప్రభాతవార్త:*




దేవాదుల ఎత్తిపోతలు వెంటనే ప్రారంభించి నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలంలోని చెరువులను నిర్దిష్ట గడువు లోపల నింపాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుండాల మండల తహసిల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల డిప్యూటీ తహసిల్దార్‌కు పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరిశ్చంద్ర, సిపిఐ మండల కార్యదర్శి రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల యాదిరెడ్డి, ఉప్పుల కొమురయ్య, పోతరబోయిన సత్యనారాయణ, పెద్ద పడిశాల మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏబీసీడీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

### -డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణ స్వాగతిస్తూ బుధవారం కూరెళ్ళ జిల్లా ఇన్చార్జి రమేష్, అధ్యక్షులు బూసి మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేస్తూ... ఆలస్యం చేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలముల పరశురాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ బోట్ల శ్రీను, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వెంకట్, రాష్ట్ర నాయకులు వడ్డే పల్లి యాదగిరి, జిల్లా నాయకులు కాలకుంట్ల రమేష్, ఆలేరు మండల అధ్యక్షులు బైరపాక సురేష్, రాజాపేట మండలాధ్యక్షులు దుబ్బాసి శ్రీనివాస్, బోట్ల అనిల్, మోత్కుపల్లి రవి, జలిగం శ్రీకాంత్, బోట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంగ్ ఫూ కరాటే పోటీలో బ్రిలియండ్ విద్యార్థులకు మెడల్స్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



కుంగ్ ఫు, కరాటే పోటీల్లో పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ నక్క కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో నిర్వహించిన నాలుగువ జాతీయ కుంఫు, కరాటే పోటీలలో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచారని అన్నారు. శారీరకంగా దారుఢ్యం, మానసిక ప్రశాంతతకు ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మాధవి, రాణి, అశోక్, ముంతాజ్ బేగం, మాధవి, రాజు, హమీద్ పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# అర్హులైన రైతులందరికీ రుణహాఫీ చేయాలి

### -భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పోకల యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం అర్హులైన రైతులందరికీ 100 శాతం రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి జూనియర్ కళాశాల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రాంత ప్రచారక్ లేగల శ్రీనివాస్ మాట్లాడుతూ.. 50 శాతం రానటువంటి వ్యవసాయదారులు వారికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను జత చేసి మళ్లీ దరఖాస్తులు పెట్టుకోవాలని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు పోకల యాదగిరి, కార్యదర్శి కాటం ఐలేష్, జిల్లా సభ్యత్వ ప్రముఖ సాధినేని రవీందర్, చీర శ్రీనివాస్ ఆలేరు అధ్యక్షులు, పారుపల్లి సంజీవరెడ్డి రాజాపేట అధ్యక్షులు, భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాణిక్య రెడ్డి, భువనగిరి మండల అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని కానిస్టేబుల్ భార్య మృతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

పట్టణంలోని రూరల్ పోలీస్ హెడ క్వార్టర్స్ లో ఉన్న రూరల్ కానిస్టేబుల్ భార్య బుధవారం ఉరేసుకుని మృతి చెందిన సం ఘటన చోటుచేసుకుంది. టౌన్ ఎస్ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచ ేస్తున్న మధుసూదన్ రెడ్డి విధులు నిర్వహించి భోజన విరామానికి ఇంటికి వెళ్ళగా భార్య విజయలక్ష్మి(35) సంవత్సరాలు రూరల్ హెడ్ కోటర్స్‌లోని ఇంట్లో చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉన్నట్లు గమనించిన కానిస్టేబుల్ పక్కనున్న క్వాటర్స్ వారికి సమాచారం ఇవ్వగా, అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# వినాయకుని పెట్టేందుకు నూతన గద్దె ఏర్పాటుకు శంకుస్థాపన

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండాలో వినాయకుని పెట్టేందుకు ఏర్పాటు చేస్తున్న నూతన గద్దె నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్తు సుధాకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైత్రి బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు తనను గద్దె నిర్మాణం చేయమని కోరడంతో తక్షణమే స్పందించి గద్దెను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా భూమి పూజను చేశారు. ఈ కార్యక్రమంలో బిలియా తండా మాజీ సర్పంచ్ జ్యోతి భాస్కర్ నాయక్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మోతిరాం నాయక్, వీరు, రవీందర్, రవి, శంకర్ నాయక్, శ్రీకాంత్, తరుణ్, శేఖర్, కృష్ణ, మైత్రి బంజారా యూత్ సభ్యులు, తండా వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం, ట్యాంక్ బహుకరణ

__నేరేడుచర్ల ఆగష్టు 21 ప్రభాతవార్త__

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.30 వేల విలువ గల నీటి శుద్ధి య ంత్రము, ట్యాంక్‌ను విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం విరాళంగా ఇవ్వగా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, అప్పటి ప్రదానోపాధ్యాయులు కొప్పుల రంగారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదా ్యర్థులకు ఎంతో ఉపయోగకరమైనటువంటి నీటి శుద్ధి యంత్రం, ట్యాంక్ ఏర్పాటు చేయడం వారు చదువుకున్న పాఠశాలపై గల ప్రేమ, విద్యార్థుల పట్ల ఆత్మీయ అనురాగాలకు నిదర్శనం అని పేర్కొన్నారు. 20 సంవత్సరాల క్రితం పాఠశాలలో 10వ తరగతి చదివి ఉన్నత చదువులు అభ్యసించి తమ జీవితాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు తాము బాల్యంలో చదువుకున ్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళ నం జరిపి చదివిన పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యూరిఫయర్ వాటర్ ప్లాంట్, ట్యాంక్‌ను ఏర్పాటు



చేయడం అభినందనీయమనా ్నరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వీరబాబు, ఎం.సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు, శౌరి, వెంకటేశ్వరరావు, మాదవి, నాగమణి, అర్జున్, ఎన్.వి.జానయ్య, వెంకటరెడ్డి, బికో జి యాదగిరి, రామమూర్తి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, లాల్ విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు నరేష్, శ్రవణ్, బాలకృష్ణ, సురేష్, చిన్న మ్మాయి, జ్యోతి, మహేశ్వరి, జానకి, సతీష్, సైదులు, అశోక్ పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

__హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 21 ప్రభాతవార్త__

మోసపూరిత వాగ్దానాలు అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని రైతులను మోసం చేస ్తుందని బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర ్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి పూటకో మాట చెపుతూ ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట ్రంలో అనేక గ్రామాలలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తూ రైతులు రోడ్లమీద నిరసనలు తెలుపుతుంటే రాష్ట్ర మంత్రులకు పట్టడం లేదని విమర్శించారు. గత పాలనలో రైతులకు అన్ని వసతులు, సంక్షేమ పథకాలు మాజీ సిఎం కేసిఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. కానీ నేడు రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు హుజూర్‌నగర్‌లో జరిగే



ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొనాలని రైతులకు, పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొప్పు ్రల సైదిరెడ్డి, మాజీ మారె ్కట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కెఎల్ఎన్.రెడ్డి, అప్పిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, పందిళ్లపల్లి శంకరరెడ్డి, రమణారెడ్డి, చెన్నబోయిన సైదులు, అరిబండి సురేష్, వేములూరి రంగాచారి, బెల్లంకొండ అమర్, అబ్దుల్ నబి, వీరమల్ల సుందరయ్య, ఇరుగు పిచ్చయ్య, సూరిశెట్టి బసవయ్య, శ్రీహరి, కుక్కడపు గురవయ్య, ములకలపల్లి రాంబాబు, జగన్‌నాయక్, ఎస్‌కె.అలీ, గువ్వల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ ఆస్తులను కాపాడాలి

## - మజీద్ కమిటీలు ఏర్పాటు చేయాలి

__హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 21 ప్రభాతవార్త__

రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ మాజీ నల్లగొండ జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్, నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ సైదా అన్నారు. బుధవారం హైద్రాబాద్‌లోని తెలంగాణ హజ్ హౌస్‌లో తెలంగాణ స్టేట్ వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని కలిసి వినతిపత్రం సమర్పించి ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ భూములు, ఆస్తులు కొంత మంది నాయకులు అధికార బలంతో వాటిని ఆక్రమించి అమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ విషయంలో వక్ ్ఫబోర్డు ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకొని రెవిన్యూ అధికారుల సహాయంతో వాటిని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. హైద్రాబాద్ ప్రాంతంలో మొహర్రం (పీర్ల పండుగ) ఉత్సవాలకు నిధులు ఇచ్చినట్లుగానే గ్రామీణ ప్రాంతాల పీర్ల ఉత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మజీద్ కమిటీలకు పాలకవర్గాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా పర ్యటించి వక్ఫ్ భూములు, మజీద్‌ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## జక్కుల మంగయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

__హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 21 ప్రభాతవార్త__

జక్కుల మంగయ్య మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటని పలువురు సిపిఐ నాయకులు అన్నారు. బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ నాయకుడు జక్కుల మంగయ్య పార్థీవ దేహంపై పార్టీ జెండా కప్పి నాయకులు నివాళులర్పించారు. కార్మిక, కర్షక ఉద్యమా లలో మంగయ్య చేసిన పోరాటాలు ఎనలేనివన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక ్కరు కృషి చేయాలని పిలుపునిచా ్చరు. రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్, సిపిఐ పార ్టీ జిల్లా నాయకులురమేష్, మామిడి నర్సయ్య, రమేష్, రామయ్య, వెంకటనారాయణ, కౌన్సిలర్ జక్కుల శంభయ్య, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలతో జీవితాలు కోల్పోవద్దు

### ఎస్ఐ రవీందర్‌నాయక్

__నేరేడుచర్ల ఆగష్టు 21 ప్రభాతవార్త__

యువత మాదక ద్రవ్యాలతో జీవితాలను కోల్పోవద్దని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ కోరారు. బుధవారం సా ్థనిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థినీ, విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతోపాటు సృజన ాత్మక నైపుణ్యాన్ని పెంచుకో వాలని, నిత్య జీవితంలో అవసరమయ్యే మెళకువలను నేర్చుకోవాలన్నారు. సెల్‌ఫోను ్ల, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మనం చేరుకోవలసిన లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సైదులు, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## శ్రీగణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు

__మేళ్లచెరువు ఆగష్టు 21 ప్రభాతవార్త__

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో గల శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ బుధవారం సందర్భంగా సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవా కిళ్ల భానుకిరణ్‌శర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

__నేరేడుచర్ల ఆగష్టు 21 ప్రభాతవార్త__





నేరేడుచర్ల మండల పిఆర్‌టియు శాఖ స్థానిక శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అద్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శి రమావత్ దీప్లానాయక్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం నూతన కమిటి అధ్యక్షులుగా యడవెల్లి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, మండల అసోసియేట్ అధ్యక్షులుగా కట్ట శ్రీనివాసరెడ్డి, మండల మహిళ ఉపాధ్యక్షురాలు దరావత్‌విజయ, మండల కార్యదర్శిగా ధరావత్ నాగయ్య, మండల మహిళ కార్యదర్శిగా ఒంటెద్దు నాగవాణిలు ఎన్నికయా ్యరు. ఈ సమావేశంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు జో ్యతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, ఎన్నికల నిర్వాహకులు కె.రమేష్, జై పురుషోత్తం, నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, హుజూర్‌నగర్ మండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్, జిలా ్ల ఉపాధ్యక్షులు కె.సైదులు, హుజూర్‌నగర్ డివిజన్ నాయకులుమన్నెం వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ నాయని సుధాకర్, మూలగుండ్ల వెంకటరెడ్డి, చందమల్ల వెంకన్న, దాసరి శ్రీని వాస్, కొండయ్య, జయప్రకాశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కె.ప్రసాద్, ఎన్.విజయ్‌కుమార్, కె.వెంకటరెడ్డి, గోపా, మహిళ ఉపాధ్యాయులు అనసూర్య, ఎం.జ్యోతి, పద్మజ, నూర్జహాన్, జమీల, జి.కవిత, సంధ ్య, స్వాతి, పి.రవి, యాదయ్య, నగేష్, సత్యనారాయణ, బి.పుల్లయ ్య, బి.వెంకటేశ్వర్లు, కొండయ్య, పి.శ్రీధర్, నాగమణి, గుండ్రెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

__తిరుమలగిరి ప్రభాతవార్త:__

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ జలగం జగదీష్ ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.. చదువుకో లేకపోయినా లేదా మధ్యలో చదువు మానేసిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకొనుటకు ఇది ఒక చక్కని అవకాశం అని, దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. .. పాఠశాలకు రాలేని విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ఒక చక్కని అవకాశం అని, దీని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. చివరి తేదీ 30 ఆగస్టు 2024లోగా ఆన్లైన్ చేసుకోవాలని అన్నారు. ఇంచార్జి కోఆర్డినేటర్ చర్లపల్లి వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

**కొండమల్లేపల్లి, ఆగష్టు 21 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసుతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులతో గ్రామం, పట్టణం అని తేడా లేకుండా ప్రజలు మంచం పడుతున్నారని గ్రామాలల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో సీజనల్ వ్యాధులు బెంబెలెత్తిస్తున్నాయని ఆడపాడదడపా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు, కాలనీలు, మురికి కాలువలు నీటి నిల వ్రతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయన్నారు. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు ప్రజలు పరిసరాలు శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని వైద్యులకు సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలతో నిత్యం ప్రజలు ప్రభుత్వం, ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. సీజనల్ వా ్యధులను గుర్తించి నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు.

**సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రులు:**

సీజనల్ వ్యాధులు భయాన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్‌ఎంపీ డాక్టర్లు



సొమ్ము చేసుకుంటున్నారు. జ్వరం వస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పేర్లు చెప్పి అనవసర పరీక్షలు నిర్వహించి దోపిడికకి పాల్పడుతున్నాయి. సాధారణ జ్వరంతో ఆసుపత్రికి వెళ్లిన ప్రాణాంతక వ్యాధి లక్షణాలు ఉన్నాయంటూ భయాందోళనకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తప్పని పరిస్థితులలో ప్రజలు, ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల ఆరాచకాలకు బలవుతున్నారన్నారు. ప్రైవేట క్లినిక్‌ల మోసాలపై ఆధారాలతో ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వాటిపై తప్పకుండా తీసుకుంటామని తెలిపారు. వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో రవి, మెడికల ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, సీహెచ్‌వ సుగుణబాయి, సూపర్‌వైజర్ రాణి, ఫార్మసిస్ట్ లక్ష్మయ్య, స్టాఫ్ నర్సు అనసూయ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం సహకారంతో త్రిపురాని అభివృద్ధి చేస్తా

**- నరేంద్ర మోడీ నాయకత్వాన..గవర్నర్లకు గుర్తింపు**

**-త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రాసేనా రెడ్డి**

**తుంగతుర్తి, ఆగష్టు 21 ప్రభాతవార్త:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి అనుసంధానం కర్తగా పనిచేయడమే గవర్నర్ బాధ్యత అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిరి పంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరు కాగా నియోజకవర్గ జిల్లా పరంగా వివిధ కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 40 సంవత్సరాలకు పైగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్రజాతీయ నాయకులు వరకు ఎదిగానని తెలిపారు. గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసినట్లు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన ప్రస్తుత త్రిపుర గవర్నర్‌గా పనిచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. త్రిపురలో 60శాంతంపైగా అడవులు ఉంటాయని గ్రీన్ ఏరియా కనడబడుతున్నాయిఅన్నారు. 32శాతం ట్రావెల్స్ ఉంటారని ప్రత్యేకంగా వారికి పాఠశాలలు ట్రైబల్ ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. మూడు వైపులా బంగ్లాదేశ్ ఉంటుందని, ఎల్లవేళలా వారికి మనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయకర్తగా ఉంటూ అధికారులతో ఎప్పటికప్పుడూ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రాల సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్ర దృష్టికి తీసుకపోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత వాసి కాబట్టి ఈ



ప్రాంతానికి మొట్టమొదటి సారిగా గవర్నర్ హోదాలోవ చ్చానన చాలా సంతోషంగా ఉందని మీరందరూ చూపెట్టిన ప్రేమ అనురాగాలు జీవితాంతం మర్చిపోలేని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిషా ్కరం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు, జిల్లా అధ ్యక్షులు భాగ్యరెడ్డి, నియోజకవర్గ అధ ్యక్షులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, జిల్లా నాయకులు కాపు రవి, మండల అధ్యక్షులు గాజుల మహేందర్, వివిధ సంఘాల నాయకులు, జర్నలిస్టులు ఓరుగంటి సత్యనారాయణ, పాలవరపు సంతోషి, లక్ష్మారెడ్డి, బండారు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తుంగతుర్తి, ఆగష్టు 21 ప్రభాతవార్త:**

పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యశాలలోని రికార్డు, మందులను పరిశీలించి మాట్లాడారు. సెప్టెంబర్ మొదటి వారం నుంచి డిసెంబర్ చివరి వరకు పశువుల గణన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జీవాలకు సంబంధించిన అన్ని రకాల మందులు వైద ్యశాలలో అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులు సద్వినియోగం చేరసుకోవాలని అన్నారు. పశువుల పచ్చిరొట్ట కోసం సబ్సిడీపై జొన్నలు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం తిరుమలగిరి, పనిగిరి, అర్వపల్లి, నూతనకల్ మండలాల్లోని పశువైద్యశాలను సందర్శించారు. ఈ కార ్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రవి ప్రసాద్, సిబ్బంది మహేష్, శ్రీనివాస్, నరేష్ , బాబు తదితరులు పాలొ ్గన్నారు.



# గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దవూర, ఆగస్టు 21 ప్రభాతవార్త:**



గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. బుధవారం వెల్మగూడెం నుండి చేపూర్ ఎక్స్ రోడ్డు వరకు మంజూరు చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల గురించి ఆలోచించి వారికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మండలాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార ్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ రెడ్డి, మండల కా ంగ్రెస్ నాయకులు, గుర్రంపోడు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఐఎన్‌టియుసి జాతీయ మహాసభలకు హాజరైన ఆకుంట్ల బాలకృష్ణ

**నాగారం 21 ప్రభాతవార్త**




న్యూఢిల్లీలో జరిగిన ఐఎన్‌టియుసి జాతీయ మహాసభలకు నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు మురహరి బుద్దారం చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన అనది కాలంలోనే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు గాను మెమోంటో అందుకున్నారు. అనంతరం జిల్లాలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని ఐఎన్‌టియుసి జాతీయ మరియు రాష్ట్ర అధ్యక్షులకు వినతిపత్రం అందజేశారు.

# అంగన్‌వాడీ సెంటర్‌కు సీలింగ్ ఫ్యాన్ బహుకరణ



**నాగారం 21 ప్రభాతవార్త**

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈదుల కిరణ్‌కుమార్ సహకారంతో అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్‌ను అంగన్‌వాడీ టీచర్ గుండా రూపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు దర్శనం వినయ్, ఎల్లస్వామి, వెంకటేష్, తరుణ్, కిరణ్, ఏఎన్‌ఎం ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాల ఎస్‌ఐగా వీరన్న

**మద్దిరాల, ఆగస్టు 21 ప్రభాతవార్త:**




మద్దిరాల ఎస్‌ఐగా వీరన్న బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ శాంతిబ ద్రతలకు ఆటంకం కలగకుండా అసాంఘీక కార్య కలాపాలకు పాటు పడకుండా పోలీస్ సిబ్బందికి సహ కరించాలని అన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మఠంపల్లి ఆగష్టు 21 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం మండలకేంద్రంలోని మోడల్ కాలేజీ అండ్ హైస్కూల్‌లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులపై పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని మఠంపల్లి పోలీస్‌వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలను సమూలంగా నిర్మూలించేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో స్కూళ్లలో, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు, యువతీ యువకులు ఇంటర్నెట్ సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసా లకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డు వివరాలు, ఓటిపి ద్వారా ఇతరులకు చెప్పకుండా గోప్యంగా ఉంచాలన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షి తులు కావద్దని, మెసెజ్‌లలో బ్లూ లింక్‌ను అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటిఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియ లో బహిర్గతం చేయవద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన



పడవద్దని, గంజాయి, మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్‌ను అతి క్రమించవద్దని, యువత ఫోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్‌వర్డ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు జాకీర్, సైదయ్య, లక్ష్మణ్, నాగరాజు, వాణి, భారతి, ఏఎస్ఐ ఆనందనాయక్, కానిస్టేబుల్ విజయ్, హోంగార్డు వెంకన్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టపల్లి దేవాలయం హుండీ లెక్కింపు

మఠంపల్లి ఆగష్టు 21 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండీ లెక్కింపు బుధవారం ఆలయ అధికారులు, ఎండోమెంట్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. 2 నెలల 24 రోజులకుగాను ప్రధాన హుండీ ద్వారా రూ.12,35,910లు, అన్నదాన హుండీ ద్వారా రూ.35,900లు, మొత్తం రూ.12,71,810లు భక్తులు కానుకల ద్వారా స్వామివారికి సమర్పించినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మిర్యాలగూడ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఇ.రమేష్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీసాయి సేవాసంఘం సభ్యులు 50మంది, దేవస్థాన సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 21 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రిపుర రాష్ట్ర గవర్నర్‌కి సన్మానం

మోత్కూర్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంతం నుండి త్రిపుర రాష్ట్రానికి గవర్నర్‌గా ఎన్నిక కాబడిన నల్లు ఇంద్రసేనారెడ్డిని బుధవారం మోత్కూర్ మున్సిపాలిటీ బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య తుంగతుర్తిలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ.. సామాన్యమైన కార్యకర్తగా విద్యార్థి దశ నుండి బీజేపీ పార్టీలో వివిధ హోదాలో పనిచేసి, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండు సార్లు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసి పార్టీకి విధేయుడగా ఉన్నానని, అలాంటి వ్యక్తిని నరేంద్ర మోదీ ప్రభుత్వం గుర్తించి నన్ను గవర్నర్‌గా నియమించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్లు, బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బల భాగ్యరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి కాపే రవి తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాములలో అంజన్న వర్ధంతి

తిరుమలగిరి ప్రభాతవార్త:



మండలంలోని తాటిపాముల గ్రామంలో అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో కారుపోతుల అంజన్న 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పాత బస్టాండ్‌లోని అంజన్న స్థూపం వద్ద మంగళవారం రాత్రి నిర్వహించారు. అంజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అక్షరాస్యత ఉద్యమకారుడు, ప్రజానాట్యమండలి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 5వేల మంది కళాకారులను తయారు చేసిన ఘనత అంజన్నకే దక్కుతుందన్నారు. అంజనన ఆశయాలను సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్, యూత్ సీనియర్ సభ్యులు కాకర్ల రమేష్, బోయపల్లి కిషన్, పయ్యంల సురేష్, యూత్ మాజీ అధ్యక్షులు దయా యాదవ్, మాజీ ఉపసర్పంచ్ యమగాని అవిలయ్య, చెరుకు శ్రీను, కోల మల్లేష్, నాయిని మల్లేష్, కందుకూరి కాంతయ్య గర్షాస్ చంద్రనారాయణ, కొడిదల రాజు, నక్క నాగరాజు, కొడిదల అంజి, చెరుకు యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై దాడి, ముగ్గురు అరెస్ట్

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపిపి కాలనీనందు వ్యభిచారం నిర్వహిస్తున్న వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య బుధవారం తెలిపారు. పట్టణంలోని ఎంపిపి కాలనీలో ఒక ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో సాయంత్రం 5 గం. సమయంలో దాడి చేయగా ఇద్దరు విటులు, ఒక బాధిత మ హిళ, గృహ నిర్వాహకురాలు ఉండగా ఇద్దరు విటులను, గృహ నిర్వాహకురాలిని అరెస్ట్ చేసి బాధిత మహిళను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. వారి వద్ద నుంచి 5 సెల్ ఫోన్లు, 3 బైక్‌లు, రూ.1700ల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని నేడు ధర్నా

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి

నేరేడుచర్ల ఆగష్టు 21 ప్రభాతవార్త



ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న నేరేడుచర్ల మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్‌లో అంక్షలు లేని రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు రుణమాఫీ అమలు చేసేందుకు ఆంక్షలు విధించడం సమంజసమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు చేపడుతున్న రైతుధర్నాను విజయవం తం చేసేందుకు బారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, మాజీ సహకార సంఘం ఛైర్మన్ అనంతు శ్రీనివాస గౌడ్, నాయకులు బొద్దుపల్లి సుందరయ్య, రాపోలు నవీన్‌కుమార్, చిట్యాల శ్రీను, తుమ్మలూరు సైదిరెడ్డి, వస్కులసుదర్శన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ నిర్వహించిన మాల మహానాడు

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్‌సీ ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకంగా దేశంలోని అన్ని దళిత సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో సంపూర్ణ భారత్ బంద్‌ను మాల మహానాడు, దళిత సంఘాల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని షాపుల బందు చేయించి, బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా మాల మహానాడు మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ మాట్లాడుతూ.. బందుకు వ్యాపార, వాణిజ్య రంగాలు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆర్టీసీ, పెట్రోల్ బంకులు, హోటల్స్, ఆటో యూనియర్, కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాలలకు సహకరించిన వారికి హృదయపూర్వక ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గంట సందీప్, కార్యవర్గ సభ్యులు గంట సంపత్, గంట ఉదయ్, తిరుమలగిరి మండల మాల మహానాడు నాయకులు కాటమల్ల మాణిక్య రావు, మద్దెల ప్రభుదాస్, గంట యాకోబు, సోమన్న, సాల్మన్, దావీదు, సుధాకర్, రవి, నరేందర్, పిల్లి సందీప్, గాజుల అరుణ్, బందెల సోని, చింతపల్లి శేఖర్, భాషమల్ల భాస్కర్, పెరుమల్ల యాకుబు తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో పశు వైద్య ఉపకేంద్రం లైవ్ స్టాక్ అసిస్టెంట్ మట్టయ్య విధులకు సరిగా రావడం లేదని అంతేకాక పశువులకు చికిత్స సైతం సరిగా అందించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే లైవ్ స్టాక్ అసిస్టెంట్ మట్టయ్యను విధుల నుండి సస్పెండ్ చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు మండలం కొప్పోలులో వివిధ ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ పశు వైద్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను, మందుల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. పశు వైద్య ఉపకేంద్రం దగ్గరికి వచ్చిన రైతులతో రుణమాఫీపై మాట్లాడి రుణమాఫీ అయింది లేనిది వివరాలను అడిగి



తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి ఫీవర్ సర్వే ఏలా నడుస్తున్నది, ఎవరు నిర్వహిస్తున్నారని గ్రామంలో ఎంతమందికి జ్వరాలు వచ్చాయని అంగన్‌వాడీ టీచర్‌ను అడగడమే కాకుండా ఫీవర్ సర్వే రిపోర్ట్‌ను సైతం పరిశీలించారు. అంతేకాక అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల నమోదు



రిజిస్టర్, పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, వంట సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కింద చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను గ్రామమంతా తిరిగి పరిశీలించారు. అక్కడక్కడ మురికి కాలువలలో ఇంకా పిచ్చి మొక్కలు ఉండడాన్ని గమనించి వాటిని తీసివేయాలని మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని రోడ్లపై ఏలాంటి చెత్త చెదారం ఉండరాదని పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపిడిఓ మంజులను ఆదేశించారు. ఇదే విషయం జిల్లా పంచాయతీ అధికారి మురళితో ఫోన్‌లో మాట్లాడి అన్ని గ్రామాలలో ఏలాంటి చెత్త చెదారం ఉండకుండా చూసుకోవాలని ప్రత్యేకించి పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. రహదారులతో సహా మురికి కాలువలన్ని శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. వంట గదిని, మధ్యాహ్న భోజనం, వంట సామాగ్రి, బియ్యాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కింద చేపట్టిన పనులను తనిఖీ చేశారు. వంట గదిని, భోజనాన్ని తనిఖీ చేసి వంట వారితో, ఉపాధ్యాయులు, ప్రదానోపాధ్యాయునితో మాట్లాడారు. బియ్యం ఏలా ఉన్నాయని భోజనం ఏలా వండుతున్నారని అడిగి తెలుసుకున్నారు.

# గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

**- సీజనల్ వ్యాధులు ప్రబలిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలి**

**- డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 21 ప్రభాతవార్త*

గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని లింగగిరి పిహెచ్‌సితోపాటు హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, ఇంటింటా ఫీవర్ సర్వేలను పరిశీలించి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్



వ్యాధులు భారీగా వ్యాపిస్తున్నందున గ్రామాలలో, పట్టణాలలో శానిటేషన్, ఫాగింగ్, దోమల నివారణ మందులను స్ప్రే చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది, పంచాయితీ మున్సిపాల్టీ అధికారులు వ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఆస్ప త్రులకు, పిహెచ్‌సిలకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో మున్సిపాల్టీలలో, వార్డులలో పర్యటించి మున్సిపల్ అధికారులకు పారిశుద్ధ్యం విషయంలో పలు సూచనలు చేశారు. అలాగే



అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ పథకం, ఆర్వో, ఎఫ్‌ఆర్, ట్రైబల్, అటవీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో నమోదు చేయబడిన 4,414 దరఖాస్తులను పరిశీలించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఈ టీంలో ఆర్డీవో, తహసిల్దార్, ఆర్ఐ, ఇరిగేషన్ ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు సభ్యులుగా నియమించారు. ఈ అధికారులు బుధవారం నుంచే దరఖాస్తులను పరిశీలన చేసి అనంతరం అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. ఆ తర్వాత పట్టణంలోని ఫణిగిరిగట్టు వద్ద 2,160 సింగిల్ బెడ్‌రూం ఇండ్ల ఆధు నీకరణ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో గృహాల నిర్మాణం పూర్తి చేయాలని, పనుల పురోగతి పెంచేందుకు హౌసింగ్ కాంట్రాక్టర్లు నిరంతరం పర్యవే క్షణ చేస్తూ కూలీల సంఖ్యను పెంచి త్వరలో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డీఎం అండ్‌హెచ్‌వో కోటాచలం, డిప్యూటి డిఎం అండ్‌హెచ్‌వో నిరంజన్, ఏరియా ఆస్ప త్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ నాజియా, పిహెచ్‌సి డాక్టర్ కళ్యాణి, డిటి డివో శంకర్, తహసిల్దార్లు జ్యోతి, మంగ, సురేందర్‌రెడ్డి, డిటి కమలాకర్, హౌసింగ్ డీఈ విజయ్‌సింగ్, అటవీశాఖ అధికారులు, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ ప్యాకేజీ, రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**-మంత్రులు భట్టి విక్రమార్కను, సీతక్కను కలిసిన ఎమ్మెల్యే కుంభం**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను బుధవారం హైదరాబాదులోని ప్రజా భవన్‌లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి బస్వాపురం భూనిర్వాసితులకు భూపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ నిధులు విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసి ఎంఆర్‌ఆర్‌సిఆర్‌ఆర్ రోడ్ల అభివృద్ధికి నిధులు కేటా యించాలని కోరారు. స్పందించిన వారు వెంటనే నిధులు విడుదల చేస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు ప్రకటన ద్వారా తెలియ జేశారు.



## మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



మహిళలు ఆకతాయిల వేధింపులకు గురైనట్లయితే షీ టీమ్ నెంబర్ 8712670235 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లాలో మహిళలను, బాలికలను ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళల భద్రతా కొరకు 8712670235 ఫోన్ నెంబర్ గల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా షీ టీమ్ బృందాలు మహిళ రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ ఆకతాయిల ఆట కట్టిస్తున్నారని అన్నారు. మహిళలు, విద్యార్థినీల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ వద్ద నిఘా ఉంచుతూ కళాశాలల్లో పాఠశాలలో విద్యార్థినీలు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. మహిళలను, యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్ బాలికల పైన ఎవరైనా అఘయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ వారిని సంప్రదించాలని నేరుగా సంప్రదించలేని వారు నల్గొండ షీ టీమ్ నెంబర్ 8712670235 డయల్ 100 ద్వారా పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్సాప్ లాంటి నెంబర్లకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో జూలై నెలలో మొత్తం 14 ఫిర్యాదులు వచ్చాయని అవేర్నెస్ ప్రోగ్రాంలు-43, కౌన్సిలింగ్-18, హాట్‌స్పాట్ 291 విజిటింగ్ చేయడమైందని తెలిపారు.

## రైతుల నుండి రుణమాఫీ ధరఖాస్తుల స్వీకరణ

*పెన్‌పహాడ్, ప్రభాతవార్త:*



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మూడు విడతల్లో చేపట్టిన 2లక్షల రూపా యల రైతు రుణమాఫీ పథకంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్క రించేందకు గాను మంగళవారం నుంచి 10రోజుల పాటు అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌ల ద్వారా వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, ఇందులో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణ మాఫీ కాని రైతుల నుండి ధరకాస్తులను బుధవారం మండల వ్యవసాయ అధికారి బాణోతు అనిల్ నాయక్ ఆధ్వర్యంలోఏఈవోలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన మూడు దఫాల జాబితాలో రుణమాఫీ కాని రైతులు వారి ఆధార్, రేషన్ కార్డులతోపాటు పట్టా పాస్‌బుక్కు, బ్యాంకు లోన్ స్టేట్‌మెంట్, తదితర జీరాక్స్ పత్రులను ప్రభుత్వం రూపొందించిన అప్లికేషన్‌కు జత చేసి ఏఈవోలకు అందజేయాలని కోరారు. గత 2 రోజు లుగా మండలంలోని 29 గ్రామాలకు చెందిన 231మంది రైతులనుండి ధర ఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కారింగుల గోపి, కోడి మురళి,సిహెచ్ శ్రావణి, రైతులుపాల్గొన్నారు.

